ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

www.prajaveekshanam.in తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 218 బుధవారం, జూన్ 18, 2025, పేజీలు - 12 వెల : 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

PJV ప్రజా వీక్షణం టీవి
Subscribe

## 42-శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం

- అంతవరకు విశ్రమించేది లేదు
- రౌంట్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత




వివరాలు 2లో

## తానెప్పుడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా...

- తెలంగాణలో అధికారం దక్కాలన్నదే ఆకాంక్ష
- కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై రాజాసింగ్ ప్రకటన



వివరాలు 2లో



### రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న

# బిఆర్ఎస్

☛పదేళ్ల అధికారంలో ఉండగా అప్పులు చేసి పోయారు☛చిత కరెంట్ అప్పులు కూడా నెత్తిన వేశారు ☛డిమాండ్‌కు తగ్గకుండా విద్యుత్ సరఫరా చేశాం☛భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పథకాలకు భట్టి శ్రీకారం☛సౌర ఇద్యుత్ ప్రాజెక్టుల్లో మహిళలకు భాగస్వామ్యం: శ్రీధర్ బాబు

**జయశంకర్ భూపాలపల్లి,జూన్ 17:** రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు. ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్ కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

మిగతావి 2లో



## యోగాతో ప్రపంచ ఐక్యతా

# స్ఫూర్తి

- యోగా సందేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 17:**యోగా అనేది కేవలం వ్యక్తిగత ఆరోగ్యం గురించి మాత్రమే కాకుండా,

మిగతావి 2లో

### ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో

# ప్రత్యేక హెల్ప్‌లైన్



**హైదరాబాద్, జూన్ 17:** ఇరాన్-ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతా వరణం నేపథ్యంలో ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న లేదా ప్రయాణిస్తున్న తెలంగాణ వాసులు, విద్యా ర్థులకు సహాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రెండు దేశాల భారత రాయబార కార్యాలయాల నుంచి అందిన తాజా వివరాల ప్రకారం, ఇప్పటి వరకు తెలంగా ణకు చెందిన ఎవరూ ప్రభావితమైనట్టు సమా చారం లేదు. అయినప్పటికీ, భవిష్యత్ పరిణా మాల దృష్ట్యా ముందు జాగ్రత్తగా

మిగతావి 2లో




వివరాలు 2లో

### మూడెకరాల రైతులకు తొలుత

# రైతు భరోసా

- 1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల

### గోదావరి-బనకచర్లపై

# కీలక నిర్ణయం

☛నేడు ఎంపిలతో ప్రభుత్వం సమావేశం ☛మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,జూన్ 17:** గోదావరి-బనకచర్ల లింక్‌ప్రాజెక్టు విషయంలో వపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం నిర్వహించ నున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి

మిగతావి 2లో

## ఒకేరోజు ఏడు ఎయిర్ ఇండియా విమానాల రద్దు

- సాంకేతిక కారణాలతో రద్దు చేసినట్లు వెల్లడి




**న్యూఢిల్లీ, జూన్ 17:**అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా దుర్ఘటన తర్వాత, మంగళవారం ఏకంగా 7 విమానాలను రద్దు చేశారు. రద్దు చేసిన విమానాల్లో 6 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైన్ విమానాలు ఉన్నాయి. ఇటీవల, అహ్మదాబాద్ లో ప్రమాదానికి గురైంది ఈ రకం విమానమే. ముందుగా, సాంకేతిక లోపాల కారణంగా అహ్మదాబాద్ -లండన్, ఢిల్లీ-పారిస్ విమానాలను మంగళవారం రద్దు చేశారు. దీని తర్వాత, లండన్-అమృత్‌సర్,

మిగతావి 2లో

### బిఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే

# కాంగ్రెస్ ఓటమి

☛వందలాది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్☛బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి☛ఈ వ్యవహారంలో కెటిఆర్ సిగ్గుతో తలదించుకోవాలి☛జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చిన మహేశ్ కుమార్



**/హైదరాబాద్, జూన్ 17:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ సిగ్గుతో తలదించుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కెసిఆర్, కెటిఆర్‌లు వేలాదిమంది కాంగ్రెస్ నేతల ఫోన్లు టాప్ చేశారని అన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరుమలని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని

మిగతావి 2లో



## ఒకేరోజు 600 మంది

# ఫోన్ల ట్యాప్

☛నక్సల్స్ సానుభూతిపరుల పేరుతో ట్యాప్
☛జాబితాలో రేవంత్, ఈటెల, అరవింద్ , రఘునందన్ రావు☛మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

**/హైదరాబాద్,జూన్ 17:** ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు

మిగతావి 2లో

# యోగాతో ప్రపంచ ఐక్యతా స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని నెలకొల్పడానికి కూడా తోడ్పడుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను ప్రధాని విడుదల చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 'చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించుకోబోతున్నాం. గత పదేళ్లుగా యోగా కేవలం భారతదేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ చేరువై వారి జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతోంది. అది మనందరికీ గర్వకారణం. ఈ ఏడాది విశాఖపట్నం కేంద్రంగా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా.. ఒక భూమి.. ఒక ఆరోగ్యం..' అనే థీమ్‌తో జరుపుకోబోతున్నాం' అని ప్రధాని పేర్కొన్నారు.

# ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో ప్రత్యేక హెల్ప్‌లైన్

(మొదటి పేజీ తరువాయి)

హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, ఢిల్లీలోని తెలంగాణ భవన్ సీనియర్ అధికారులు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో, ఆయా దేశాల రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదిస్తూ అవసరమైతే తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. సహాయం అవసరమైన వారు ఫోన్ : వందన,పి.ఎస్, రెసిడెంట్ కమిషనర్ 9871999044, జి.రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ 9643723157, జావేద్ హుస్సేన్, లైజన్ ఆఫీసర్ 9910014749, సిహెచ్.చక్రవర్తి, పౌర సంబంధాల అధికారి 9949351270 నెంబర్లను సంప్రదించవచ్చన్నారు.

# మూడెకరాల రైతులకు తొలుత రైతు భరోసా

## - 1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల



**ఖమ్మం,జూన్ 17:** తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం 1,551 .89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా వ్యవ సాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రోజు 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అయితే, అందుకోసం 1551.89 కోట్ల రూపాయలను విడుదల చేశామని మంత్రి తుమ్మల తెలిపారు. 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.

# గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. 'ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి-బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం'అని ఉత్తమ్ తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ.8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 6 హామీలలో భాగంగా రాష్ట్రంలో 50 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తేల్చి చెప్పారు. జిల్లాలో 47 వేల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నాం.. 46 వేల వ్యవసాయ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇక, సౌర శక్తి ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మహిళా సంఘాలకు ఇవ్వడానికి సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పాఠశాలకు ఉచిత కరెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం.. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బంది ఉన్నప్పటికీ, 7 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్టాన్ని సంక్షేమ పథంలో తీసుకెళ్తున్నామన్నారు. బీఆర్ఎస్ వాళ్ళ ఉచిత బస్ ప్రయాణం ఎందుకు ఇస్తున్నారు అని విమర్శిస్తున్నారు.. ఎందుకు ఇస్తున్నామో మహిళలను అడగండి అని సూచించారు. ఇక, గోదావరి నదీ జలాల కొరకు మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం ప్రాజెక్టులను నిర్మించామని గొప్పలు చెప్పే వాళ్ళు ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇవ్వకుండా తరలించుకెళ్లారని మండిపడ్డారు. గోదావరి నది జలాలకు సంబంధించి ఎగువన ఉన్న మహారాష్ట్ర, దిగువన ఉన్న ఆంధ్ర వాళ్ళు తెలంగాణ రాష్టానికి నీరు ఇచ్చిన తర్వాతే మీరు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ముందు మా రాష్టానికి నీరు ఇచ్చిన తర్వాతే పక్కా రాష్ట్రాలకు నీటిని తరలించాలని అప్పుడే చెప్పామని శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. అలాగే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం ఇస్తామని చెప్పాం.. ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం.. కొంచం సమయం పట్టొచ్చు కానీ చేసి చూపిస్తాం.. ఇక, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం.. అభివృద్ధి చేసి చూపిస్తామని వెల్లడించారు. కొత్త జిల్లాలో కొత్త మండలాలకు విద్యుత్ ఏఈ కార్యాలయాలు మంజూరు చేశారు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకి నా కృతజ్ఞతలు.. దీంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకే ఇవ్వాలని కలెక్టర్ లకు చెప్పాం.. ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా అవసరం ఉన్న కూడా కలెక్టర్ చూసి కేటాయిస్తుంది.. వచ్చే విడతలో తప్పకుండా ఇల్లు లేని పేదల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చెప్పారు.

# బిఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా అధికారంలో ఉండాలనే దుర్బుద్ధితో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. మ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ది పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.



# 42శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం

- అంతవరకు విశ్రమించేది లేదు
- రౌంట్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత

**మెదక్,జూన్ 17:** బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు సాధించుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బీసీలంతా చైతన్యం కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు పోరాడుతామని అన్నారు. మంగళవారం మెదక్ జిల్లాలో కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్దంగా 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇది రాజకీయ వేదిక కాదు.. మానవ హక్కుల వేదిక అని చెప్పారు. విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపామని తమకు ఏం సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అనడం సరికాదని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత. బీసీ బిల్లు సాధనకు కేందప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి జులై 17వ తేదీన రైల్‌రోకో చేపడతామని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అంశం తేలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామనడం సరికాదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆపుతామని చెప్పారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే బీసీ బిడ్డల కాళ్ల వద్దకు పదవులు వస్తాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇదిలావుంటే కవిత పర్యటనకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డిలు దూరంగా ఉన్నారు.

# ఒకేరోజు 600 మంది ఫోన్ల ట్యాప్

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు.

# ఒకేరోజు ఏడు ఎయిర్ ఇండియా విమానాల రద్దు

(మొదటి పేజీ తరువాయి)

బెంగళూర్-లండన్ విమానాలు కూడా రద్దయ్యాయి. మా ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి మేము చింతిస్తున్నాము మరియు వీలైనంత త్వరగా వారిని వారి గమ్యస్థానానికి చేర్చడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాము. మేము హోటల్ వసతిని అందిస్తున్నాము. ప్రయాణీకులు రద్దు చేసుకుంటే ఉచిత రీషెడ్యూలింగ్‌పై పూర్తి వాపసులను కూడా అందిస్తున్నాము' అని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. గత వారం అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో 242 మందిలో ఒకరు మినహా అందరూ ప్రాణాలు కోల్పోయారు. విమానం డాక్టర్స్ హాస్టల్‌పై కుప్పకూలడంతో నేలపై చుట్టుపక్కల ఉన్న 33 మంది వరకు మరణించారు.

# తానెప్పుడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా...

- తెలంగాణలో అధికారం దక్కాలన్నదే ఆకాంక్ష
- కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై రాజాసింగ్ ప్రకటన

**/హైదరాబాద్,జూన్ 17:** పార్టీలోని ప్రతి ఒక్కరూ బాగుపడాలి, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలనేది తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజాసింగ్ పునరుద్ఘాటించారు. తానెప్పుడూ వ్యక్తిగత లబ్ధి లేదా పదవుల కోసం పని చేయలేదని స్పష్టం చేశారు. తన కృషి ఎప్పుడూ పార్టీని బలోపేతం చేయడం, పార్టీ ఆదర్శాలను అంకితభావంతో పనిచేయడంపైనే తాను దృష్టి పెట్టానని అన్నారు. కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. పార్టీలో అందరికీ తగిన గౌరవాన్ని ఇస్తూ, ఈ విషయంపై తాను నేరుగా స్పందించాలనుకుంటున్నానని తెలిపారు. తన ఉద్దేశ్యం ఎప్పుడూ సరళంగా, నిష్కల్మషంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనను రాజాసింగ్ విడుదల చేశారు. అయితే, తెలంగాణలోని అన్ని 119 నియోజకవర్గాల్లో ఎలా విజయం సాధించడానికి బదులుగా, తనను మాత్రమే లక్ష్యంగా చేసుకొని, తనను విడదీసి, అడ్డంకులు సృష్టిస్తున్నారని.. అయినప్పటికీ తాను పార్టీకి అంకితమైన, నిస్వార్థ సేవ చేశానని రాజాసింగ్ చెప్పారు. పార్టీ కార్యకర్తను ఇబ్బంది పెడితే ఏం లాభమని రాజాసింగ్ ప్రశ్నించారు. తాను ఎప్పుడూ పార్టీకి అనుకూలంగా నిలబడ్డానని గుర్తుచేశారు. ఈ రోజు తాను తన కోసం కాకుండా, పార్టీ ఐక్యతకు, అదే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న లక్షలాది కార్యకర్తల మనోబలాన్ని కాపాడుకోవటం కోసం మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. కిషన్‌రెడ్డి తమకు కొంత సమయం కేటాయించాలని కోరారు. తాను, పార్టీ సహచరులు మీతో వ్యక్తిగతంగా కలిసి, తమ సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తామని చెప్పారు. కిషన్‌రెడ్డి ఎక్కడైనా, ఎప్పుడైనా సమావేశం నిర్ణయిస్తే తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తాము పార్టీని విభజించడానికి కాదని, ఐక్యతను తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. పార్టీ నిజమైన లక్ష్యాన్ని మనం మరచిపోకూడదని చెప్పారు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం అవసరమని అన్నారు. వ్యక్తిగత విభేదాలను విడిచిపెట్టి, ఐక్యంగా పని చేద్దామని రాజాసింగ్ కోరారు.



ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

బుధవారం, జూన్ 18 2025



www.prajaveekshanam.in

# పెద్దింట్లో అంగన్వాడి సెంటర్



**అడ్డతీగల 18:**అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం గుండులు పంచాయతీలో గల గ్రామంల సారంపేట లో సుమారు ఐదు సంవత్సరాల నుండి అంగన్వాడి సెంటర్ బిల్డింగ్ లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు సుమారు 15 మంది పిల్లలు ఉన్నారు కనీసం వంట పాత్రలు కూడా లేవు అది ఇంట్లో అంగన్వాడి పెట్టడంతో నెలకు అద్దె 1500 రూపాయలు అద్దే ఓనర్ కి ఇవ్వడం జరుగుతుంది. అలాగే గ్యాస్ కి 300 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది గ్యాస్ బండ ఖరీదు ఎనిమిది వందల ఎనభై రూపాయలు ఇవన్నీ భరిస్తూ ముందుకు నడిపిస్తున్న అంగన్వాడీ టీచర్ మాసరు వరలక్ష్మి వాపోతున్నారుద

# పూర్తికాని అంగన్వాడీ బిల్డింగ్



**అడ్డతీగల :**అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలంలో సారంపేట గ్రామంలో సుమారు ఆరు సంవత్సరాల క్రితం బిల్డింగ్ వచ్చిందని పని మొదలుపెట్టారు స్తంభాలు వేశారు వేసి స్లాప్ వేసి పని అయిపోయిందని చేతులు దులుపుకొని బయటకు వెళ్లిపోయాడు కాంట్రాక్టర్ ఇదేంటని గ్రామస్తులు అడిగితే మళ్లీ పది రోజులు పోయిన తర్వాత వస్తాను పని మొదలు పెడతానని వెళ్లిపోయాడు అది ఇంట్లో ఉంటూ ఎంతో ఇబ్బంది పడుతున్నామని అంగన్వాడీ టీచర్ మోసరు వరలక్ష్మి వ్యక్తం చేశారు

# గంగవరం: ఉత్కర్ష అభియాన్ తో గిరిజన గ్రామాల అభివృద్ధి



**అడ్డతీగల :**

కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన ఉత్కర్ష అభియాన్ పథకం ద్వారా రంపచోడవరం డివిజన్లో గిరిజన గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని ఐటీడీఏ పీవో సింహాచలం అన్నారు. గంగవరం మండలం కుసుము రాయి లో ఈ పథకంపై గ్రామస్తు లకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. పిఓ సింహాచలం మాట్లాడుతూ డివిజన్లో 211 గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన జరుగుతుందన్నారు.

# పాఠశాలలో మౌళిక సదుయాలు కల్పిస్తాం: ఎమ్మెల్యే అమిలినేనిసురేంద్ర బాబు





**అనంతపురం :**పాఠశాలలో ఆగిపోయిన టాయిలెట్స్, వంట గదిని త్వరలోనే పూర్తి చేయించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వారు పేర్కొన్నారు పల్లె బాట కార్యక్రమం కోసం దురదకుంట గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేని పాఠశాల ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు పాఠశాలకు వెళ్లిన ఎమ్మెల్యే అమిలినేని గత ప్రభుత్వం నాడు నేడు అంటూ అర్భాటంగా పనులు చేసి ఎక్కడివక్కడ వదిలేశారని ఎమ్మెల్యే దృష్టికి తీసు కురావడంతో తన మిత్రుల ద్వారా వాటిని త్వర లోనే పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వారికి హామీ ఇచ్చారు

# అడ్డతీగల : అంగన్వాడీ సరుకులు పక్కదారి



**అల్లూరి :**

అడ్డతీగలమండలం తిమ్మాపురం-2 అంగన్వాడి సెంటర్ నుంచి సరుకులు బయటికి తరలిపోతుండగా పట్టుకున్నా మని గ్రామస్తులు మంగళవారం తెలిపారు. 70 కిలోల బియ్యం, 11 కిలోల పప్పు, 60 గుడ్లు, రెండు నూనె ప్యాకెట్స్ పట్టుకొని ఐసిడిఎస్, సూపర్ వైజర్ అరుణలతకు అప్పగించామన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, అక్కడ పనిచేస్తున్న అంగనవాడి వర్కర్లను విధుల నుంచి తప్పించి వేరే వర్కర్లు కు చార్జ్ అప్పగిస్తామని అరుణలత పేర్కొన్నారు.

# డ్రోన్ హబ్ గా అమరావతి డ్రోన్ ఆపరేటర్లుగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశం ఎమ్మెల్యే అమిలినేని






**అనంతపురం :**రాష్ట్ర ప్రభుత్వం యువతకు మంచి శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వారి భవితకు భరోసా కల్పించే లక్ష్యంతో అమరావతిని డ్రోన్ హబ్ గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు నేడు ప్రజావేదిక వద్ద వ్యోమిక కంపెనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఉచిత డ్రోన్ ఆపరేటింగ్ శిక్షణను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు లాంచనంగా ప్రారంభించారుఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిని డ్రోన్ హబ్ గా తీర్చిదిద్దుతున్నారని అందుకు యువ కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు కూడా తొడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. డ్రోన్ ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమం ప్రతి నెల రెండు బ్యాచ్ లుగా 100 మంది యువతకు శిక్షణ ఇస్తారని యువత చక్కగా వినియోగించుకుని మంచి శిక్షణ పొందిఉపాధిమార్గాలనుఅందిపుచ్చుకోవాలన్నారు

# ఉల్లాస, ఉపశమన ఆనంద వేదికలు - పిక్నిక్‌లు

**(18 జూన్ "అంతర్జాతీయ పిక్నిక్ దినోత్సవం" సందర్భంగా)**

'పిక్నిక్' అనే పదానికి మూలం 'పిక్-నిక్' అనబడే ఫ్రెంచ్ పదం నుంచి వచ్చిందని, దీని అర్థం ఒక్కొక్కరు ఒక్కో వంటను తీసుకొని వచ్చి అందరూ కలిసి ఆనందంగా రుచు చూసే సంబరం అని తెలుసుకోవాలి. కాలక్రమంలో పిక్నిక్ అనే ఆచారం ఆనందానికి, యాంత్రిక జీవనం నుంచి ఉపశమనానికి, సన్నిహితులతో కలిసి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ బయటి ప్రదేశాల్లో భోజనాలు చేయడానికి వేదికగా బహుళ ప్రచారం పొందింది. దీనినే మనం వనభోజనాల పేరుతో ఊరు వాడ ఏడాదికోసారి తప్పకుండా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. వేగవంతమైన నిత్య జీవన విధానం నుంచి కొన్ని గంటలు ఆహ్లాదకర బహిరంగ ప్రదేశాలకు వచ్చి బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు అందరూ ఏదోఒక అందాల ప్రకృతి ప్రదేశాలకు వెళ్లి అందరూ కలిసి ఆడుతూ, పాడుతూ, సరదాగా గడుపుతూ, భోజనాలు చేస్తూ రోజంతా సంతోషాల విందులను అనుభవిస్తూ ఘనంగా జరుపుకునే పండుగ లాంటిదని పిక్నిక్.

**అంతర్జాతీయ పిక్నిక్ దినోత్సవం:**

పిక్నిక్ అనే వేడుకలో చిన్న లేదా పెద్ద సమూహం పాల్గొన వచ్చు. ఆత్మీయులతో కలిసి సరదాగా గడపుతూ కలిసి భోజనాలు చేస్తూ, మానసిక ఉల్లాసం, శారీరక విశ్రాంతి పొందడం, వినోదాల విందు ఆరగించడం, ప్రకృతి అందాలను అనుభవిస్తూ, మానవ సంబంధాలు బలపడడం, ప్రకృతికి కృతజ్ఞతలు తెలపడం, సంస్కృతుల వినిమయం జరగడం, కుటుంబ అంతా ఒక రోజు స్వేచ్ఛగా గడపడం లాంటి ప్రయోజనాలను పిక్నిక్‌లు కలిగిన ఉన్నాయి. బహుళ ప్రయోజనాలు కలిగిన పిక్నిక్ ఆచారాలను ప్రోత్సహించడానికి ప్రతి ఏట 18 జూన్‌న "అంతర్జాత పిక్నిక్ దినోత్సవం (ఇంటర్నేషనల్ పిక్నిక్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది.కనీసం ఏడాదికి ఒకసారి కుటుంబాలు, ఆత్మీయులతో కలిసి పిక్నిక్ వెళ్లడం అలవాటుగా మార్చుకోవాలి, ఆత్మీయుల మనసుకు మరింత దగ్గరకు చేరాలి. మంచి రుచికరమైన ఆహారాన్ని ఆస్వాదిస్తూ, సహజ ప్రకృతి అందాలను వీక్షిస్తూ, తిరిగి మానసికంగా / శారీరకంగా రీచార్జ్ అవుతూ జీవితాలను సుసంపన్నం చేసుకుందాం, అన్ని ఆచారాలను పాటిస్తూ ఆనందతాండవం ఆడుదాం, అద్భుత జ్ఞాపకాలను మనో ఆల్బమ్‌లో శాశ్వతంగా దాచుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# పాలస్తీనాకు సంఘీభావంగా నిలుద్దాం సిపిఎం

**అనంతపురం :** పాలస్తీనా దేశంపై ఇజ్రాయిల్ ప్రభుత్వం సాగిస్తున్న ఊచకోతకు నిరసనగా ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో టవర్ క్లాక్ దగ్గర మానవహారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి పాలస్తీనా దేశం పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల్లో దాదాపు 60 వేల మంది పైగా పాలస్తీనియన్ లు మరణించారని వీరిలో అత్యధిక మంది చిన్నారులు,మహిళలు ఉన్నారని తెలిపారు. ఇజ్రాయిల్ ప్రభుత్వం ఆస్పత్రులు, పాఠశాలలు ,శరణార్థుల కేంద్రాలను లక్ష్యంగా చేసు కుని దాడులు చేస్తున్నదని విమర్శించారు . ఇజ్రాయిల్ దేశం ఒక జాతిని సమూలంగా నాశనం చేసే విధంగా పాలస్తీనా పై దాడులు చేస్తున్నదని చిన్నపిల్లల పట్ల దాడులను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మేధావులు, సామాజిక కార్యకర్తలు, మానతా వాదులు ఖండిస్తున్న ఏమాత్రం లెక్క చేయడం లేదని, పైగా చిన్న పిల్లల మీద దాడిని ఇజ్రాయిల్ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు సమర్ధించుకుంటున్నారనివిమర్శించారు.పాలస్తీనా దేశం మీద ఇజ్రాయిల్ చేస్తున్న దురాగతాలను భారత ప్రభుత్వం చూచి చూడనట్లువ్యవరిస్తున్నదనివిమర్శించారు. భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ పట్ల మెతక వైఖరిని అవలంబిస్తున్నదని తెలిపారు. వలసవాద వ్యతిరేక సంఘీభావం, జాతి విమోచన ఉద్యమాలకు మద్దతునిస్తూ భారత్ సుదీర్ఘ కాలంగా అనుసరిస్తూ వచ్చిన వలసవాద వ్యతిరేక, జాతి విమోచన ఉద్యమాలకు మద్దతు ఇచ్చే విదేశాంగ విధానం నుండి వెనక్కు తగ్గడం సిగ్గుచేటని విమర్శించారు. పాలస్తీనా ప్రయోజనాలకు ఇప్పటివరకు మన దేశం ఇచ్చిన చారిత్రక మద్దతుకుఅనుగుణంగా భారత ప్రభుత్వం సూత్రబద్ధమైన వైఖరి తీసుకోవాలని కోరారు. భారతదేశం పాలస్తీనా ప్రజలకు సంఘీభావం ప్రకటించి ఇజ్రాయిల్ కు సైనిక, భద్రతా సహకారాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. భారతదేశ ప్రజలు పాలసీ నాకు సంఘీభావంగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వెంకట్ నారాయణ, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్, ఇర్ఫాన్ ,మసూద్ నగర్ కమిటీ సభ్యులు బాలకృష్ణ, రాజు, ఎన్టీఆర్ సీనా, లక్ష్మీనారాయణ ఎర్రి స్వామి ,ఇస్మాయిల్, ఆది, ఆజాం, రామలింగారెడ్డి, రామాంజనేయులు ,శంకర, మనీ, ఇజ్రాయిల్, ప్రసాద్, వలీ, సిద్దు, వెంకటేష్,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా నోటు పుస్తకాలుఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమం ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంతపురం :**జర్నలిస్టుల కష్టాలు చూసే ఈ కార్యక్రమాన్ని చేపట్టాం..రేపటి రామాంజనేయులుజర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం కలెక్టర్ వినోద్ కుమార్జర్నలిస్టులకు రావాల్సిన వాటి గురించి అసెంబ్లీలో ప్రస్తావిస్తా.పల్లె సింధూర రెడ్డి అనంతపురం జిల్లాలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక క్లబ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, బాలాజీ సంస్థల చైర్మన్ పల్లె కిషోర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏపీడబ్ల్యూ జేఎఫ్ జిల్లా కార్యదర్శి రేపటి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉరవకొండ హెచ్ఎంటీవీ రిపోర్టర్‌కు కలెక్టర్, ఎమ్మెల్యే,జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు జిల్లాలో వివిధ ఛానల్లలో పత్రికల్లో పని చేస్తున్న సుమారు 270 మంది జర్నలిస్టులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదివే పిల్లలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ ఈ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో చాలామంది పేద జర్నలిస్టులు ఉన్నారని..ప్రతి సంవత్సరం వారి పిల్లల చదువులకు చాలా ఖర్చులు చేస్తుంటారన్నారు. ఇలాంటి జర్నలిస్టులకు ఎంతోకొంత సాయం చేయాలన్న ఉద్దేశంతోనే ఈ పుస్తకాల పంపిణీ చేపట్టి నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ దృష్టికి జర్నలిస్టుల సమస్యలు తీసుకెళ్లామని.. కచ్చితంగా వాటన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. జర్నలిస్టుల పిల్లలందరికీ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఉచితంగా విద్య అందించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఇప్పటికే కలెక్టర్ సానుకూలం గాస్పందించారని జర్నలిస్ట్ రేపటి రామాంజనేయులు చెప్పారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తన తండ్రి కూడా ఒకప్పుడు జర్నలిస్టుగా పని చేశారని గుర్తు చేసుకున్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఎంతో మంచి కార్యక్రమం చేశారని ఆయన అభినందించారు.జర్నలిస్టుల సమస్యలను కచ్చితంగా పరిష్కరి స్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు తమ కుటుంబ సభ్యుల లాంటి వారిని వారి పిల్లల కోసం పుస్తకాలు ఇవ్వడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని.. ఖచ్చితంగా అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఆమె హామీ ఇచ్చారు. మరోవైపు బాలాజీ, వివేకే విద్యా సంస్థల చైర్మన్ పల్లె కిషోర్ రెడ్డి మాట్లాడుతూ తాను తొలిసారి ప్రెస్ క్లబ్ కు రావడం చాలా సంతోషంగా ఉందని..ఇది తన సొంత ఇంటికి వచ్చినట్లు ఉందన్నారు. ఇక్కడ ఉన్న వారంతా తమకుటుంబంలో భాగమే నని జర్నలిస్టుల పిల్లలకు పుస్తకాలు ఇవ్వడం తమకు దక్కిన అదృష్టమని అన్నారు భవిష్యత్తులో కూడా ఎలాంటి సాయం కావాలన్నా చేస్తామన్నారు. ఉరవకొండలో రోడ్డు ప్రమాదంలో మరణించిన జర్నలిస్టు కుమారుడి చదువు బాధ్యతలు తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు

# కుందుర్పి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు రేపు గ్రామ కమిటీల ఎంపిక

**అనంతపురం :** కుందుర్పి మండలం లో ఉన్న అన్ని గ్రామాలకు రేపటి రోజున ఉదయం 9.00 గంటలకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు కుందుర్పి మండల ఇంచార్జ్ దేవినేని ధర్మతేజ సమక్షంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ఎంపిక కార్య క్రమం ఉంటుంది కావున కుందుర్పి మండలం లోని అన్ని గ్రామాల టీడీపీ నాయకులు ప్రజావేదిక చేరుకోవాలని తెలియజేసు _న్నాము..మిగిలిన మండలాల కు చెందిన ఎవరు కూడా ప్రజావేదిక వద్దకు రావద్దని ఎలాంటి ఆపాయింట్మెంట్ ఉండవని తెలియజేస్తున్నాము



# యోగాంధ్రలో పాల్గొందాం ముఖ్యఅతిథిగా శింగనమల నియోజకవర్గం శాసన సభ్యురాలు బండారు శ్రావణిశ్రీ



**అనంతపురం :**

జీవన నాడీలో ఒక భాగమైనటువంటి యోగ గురించి మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శింగనమల నియోజకవర్గం శాసన సభ్యురాలు బండారు శ్రావణిశ్రీ రేపు అనగా 18 తేది నాడు శింగనమల మండల కేంద్రమునందు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు యోగ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది రేపు ఉదయం 6:30 నుండి ప్రారంభిం చబడును ఈ యోగా కార్యక్రమంలో యువతి యువకులు ప్రజలు మరియు ప్రభుత్వ కార్యాలయాల అధికారులు పాల్గొని యోగ ఆసనాల గురించి గురువుల ద్వారా సూచనలు సలహాలు తీసుకొని నిత్యము జీవిత భాగంలో యోగాను ఒక భాగంగా చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది కావున ప్రతి ఒక్కరూ చేయవలసిందిగా కోరుచున్నామన్నారు ఈ కార్యక్రమం లో సి వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ మొండి పోగుల ఎర్రి స్వామి టిడిపి ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్డి మునీంద్ర ఐ టీడీపీ చాంపియన్ ఎన్ విజయ్ కుమార్ఎం సూర్య ప్రకాష్ గుర్రప్పకే.అట్టె ధనుంజయపాల్గొన్నారు

# కనకదాస కల్యాణమంటపానికి 25 లక్షల ఎంపీ నిధులు:ఎమ్మెల్యే అమిలినేని

**అనంతపురం :**కళ్యాణదుర్గం పట్టణంలో నిర్మిస్తున్న కనకదాస కల్యాణ మంటపం నిధుల కొరతతో గత ఐదేళ్లుగా ఆగిపోయిందని కురుబ సంఘం నాయకులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి ఎంపీ నిధుల నుంచి 25 లక్షల రూపాయలు మంజూరు చేయించారు అలాగే కళ్యాణదుర్గం పట్టణంలోని కనకదాసు సర్కిల్ వెడల్పు చేసేందుకు అక్కడ సర్వే చేయిం చమని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని కురుబ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు





# సిట్ అధికారులకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్ వాగ్మూలం



**పటాన్ చెరు :**ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ వాంగ్మూలం ఇచ్చారు. మంగళవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న వీరు ముగ్గురు సిట్ అధికారులకు సాక్ష్యాలు అందజేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ కార్యకర్తల హడావుడి నెలకొన్నది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఫోన్ ట్యాపింగ్ కారణంగా కాంగ్రెస్ పార్టీ చాలా చోట్ల ఓటమిపాలయ్యిందన్నారు. ఎన్నికల ముందు కావాలనే తమ ఫోన్లు ట్యాప్ చేశారని, మేము ఎక్కడికి వెళ్లినా మా కార్లను ఆపివేసేవారని, తనిఖీలు చేసేవారని పేర్కొన్నారు. తాము ఎక్కడికి వెళ్తున్నామనే సమాచారం తెలుసుకుని ముందుగానే తమను హౌస్ అరెస్ట్ చేశారన్నారు. చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నేతల ఫోన్‌లు ట్యాప్ చేయడం హేయమైన చర్య అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్, కేటీఆర్, అప్పటి చీఫ్ సెక్రెటరీ, ప్రభాకర్ రావుతో కలిసి 600 మంది ఫోన్‌లు ట్యాప్ చేశారన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# చికెన్‌ను స్కిన్‌తో తినాలా.. వద్దా.. స్కిన్‌తో తింటే ఏమవుతుంది..?



ఒకప్పుడు ఇళ్లలో నాటు కోళ్లను అధికంగా పెంచే వారు. కనుక ఎప్పుడో ఒకసారి లేదా చుట్టాలు వచ్చినప్పుడు, పండుగల సమయంలో నాటు కోళ్లను కోసి కూర వండి తినేవారు. ఒకప్పుడు ఇళ్లలో నాటు కోళ్లను అధికంగా పెంచేవారు. కనుక ఎప్పుడో ఒకసారి లేదా చుట్టాలు వచ్చినప్పుడు, పండుగల సమయంలో నాటు కోళ్లను కోసి కూర వండి తినేవారు. కానీ ఇప్పుడు వారం వారం, ఇంకా చెప్పుకొస్తే వారం మధ్యలోనే ఎప్పుడంటే అప్పుడు బ్రాయిలర్ చికెన్ తింటున్నారు. బ్రాయిలర్ చికెన్ ను చాలా మంది స్కిన్ లేకుండా తింటున్నారు. చికెన్ ను స్కిన్‌తో తినకూడదని, మంచిది కాదని కొందరు భావిస్తుంటారు. అందుకనే స్కిన్ లెస్ చికెన్‌ను తింటున్న వారి సంఖ్య పెరుగుతోంది. అయితే నిజంగానే చికెన్‌ను స్కిన్‌తో తినకూడదా.. చికెన్‌ను స్కిన్‌తో సహా తింటే ఏమవుతుంది..? దీనిపై ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారు.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.ఆరోగ్యకరమైన కొవ్వులు..చికెన్‌ను స్కిన్‌తో తినకూడదని, తింటే ఆరోగ్యానికి హాని కలుగుతుందని అనుకోవడం వట్టి అపోహేనని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. చికెన్ స్కిన్‌లోనూ మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయని వారు అంటున్నారు. చికెన్ స్కిన్‌లో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఓలియిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వు జాబితాకు చెందుతుంది. అలాగే కొద్ది మొత్తంలో పాలిఅన్‌శాచురేటెడ్ కొవ్వులు కూడా ఉంటాయి. ఈ రెండు రకాల కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మన శరీరంలో చేరే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. కనుక చికెన్‌ను స్కిన్‌తో సహా తినాలని నిపుణులు సూచిస్తున్నారు.క్యాలరీల విషయంలో..చికెన్ లో శాచురేటెడ్ కొవ్వులు కూడా ఉంటాయి. కానీ వీటితో పోలిస్తే ఆరోగ్యకరమైన కొవ్వులే ఎక్కువ. కనుక చికెన్‌ను స్కిన్‌తో సహా తినాలని నిపుణులు చెబుతున్నారు. ఇక చికెన్ బ్రెస్ట్ పీసును స్కిన్‌తో సహా తింటే స్కిన్‌లెస్ కన్నా 30 నుంచి 50 క్యాలరీలు మాత్రమే అధికంగా చేరుతాయి. అంతేకాని చికెన్ స్కిన్‌ను తింటే పెద్ద ఎత్తున క్యాలరీలు చేరవు. ఇక చికెన్ స్కిన్‌లో కొల్లాజెన్ ఉంటుంది. ఇది మన చర్మం, శిరోజాలు, గోళ్ల సంరక్షణ, పెరుగుదలకు సహాయం చేస్తుంది. దీంతో ఆయా భాగాలు ఆరోగ్యంగా ఉంటాయి. చికెన్‌లో ఉండే మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వుల కారణంగా కొలెస్ట్రాల్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.ఎలా తినాలి..?చికెన్‌ను స్కిన్‌తో తింటేనే ఎక్కువ రుచిగా ఉంటుంది. పైగా వంట వండే సమయంలో పోషకాలు ఎక్కువగా కోల్పోకుండా ఉంటాయి. అలాగే చికెన్ స్కిన్‌లో కొవ్వు ఉంటుంది కనుక అదనపు నూనె లేకుండానే చికెన్ వండవచ్చు. ఇది నూనె వాడకాన్ని తగ్గిస్తుంది. చికెన్‌ను స్కిన్‌తో సహా తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అయితే చికెన్‌ను స్కిన్‌తో సహా తినడం ఆరోగ్యకరమే అయినప్పటికీ బరువు అధికంగా ఉన్నవారు, కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉన్నవారు, గుండె జబ్బులు ఉన్నవారు చికెన్‌ను స్కిన్‌తో సహా తినకూడదు. చికెన్ స్కిన్‌లో సోడియం అధికంగా ఉంటుంది కనుక కిడ్నీ సమస్యలు ఉన్నవారు కూడా దీన్ని తినకూడదు. అలాగే చికెన్‌ను వేపుడులా కాకుండా ఉడకబెట్టి మాత్రమే తినాలని, అప్పుడే మన శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయని, లేదంటే అనారోగ్యాల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ప్రపంచంలోనే తొలిసారి.. ఆ ప్రాణాంతక వ్యాధికి మందు దొరికింది..



రక్తం క్యాన్సర్‌తో బాధపడుతున్న వేలాది మంది రోగులకు శుభవార్త! యూకేలో రక్తం క్యాన్సర్‌కు చికిత్స అందించడానికి ఒక నూతన, వినూత్న ఔషధాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ చికిత్సను 'ట్రోజన్ హార్స్' ఔషధం అని పిలుస్తున్నారు. క్యాన్సర్ కణాలను లోపలి నుంచే లక్ష్యంగా చేసుకుని నాశనం చేసే ఈ అద్భుతమైన చికిత్సను ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా ఇంగ్లండ్‌లోని నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్‌ఎస్) అందించనుంది.'బెలాంటామ్యాబ్ మాఫోడోటిన్', దీనిని 'బ్లెనెప్' అని కూడా పిలుస్తారు, ఇది ఒక రకమైన 'టార్గెటెడ్ యాంటీబాడీ థెరపీ'. సాంప్రదాయ కీమోథెరపీకి భిన్నంగా, ఈ ఔషధం ఆరోగ్యకరమైన కణాలకు హాని కలిగించకుండా కేవలం క్యాన్సర్ కణాలను మాత్రమే గుర్తించి, వాటిలోకి ప్రవేశించి నాశనం చేస్తుంది. పురాతన ట్రోజన్ హార్స్ కథ మాదిరిగానే ఇది పనిచేస్తుంది.ఈ ఔషధం క్యాన్సర్ కణం ఉపరితలంపై ఉన్న ఒక నిర్దిష్ట ప్రోటీన్‌కు అంటుకుని, క్యాన్సర్ కణంలోకి 'దొంగతనంగా' ప్రవేశిస్తుంది. లోపలికి వెళ్ళిన తర్వాత, అది ఒక శక్తివంతమైన విషపూరిత పదార్థాన్ని విడుదల చేస్తుంది. ఇది చుట్టుపక్కల ఉన్న ఆరోగ్యకరమైన కణాలకు హాని కలిగించకుండా క్యాన్సర్ కణాన్ని లోపలి నుంచే చంపేస్తుంది.అగ్రెసివ్ బ్లడ్ క్యాన్సర్‌కు ఆశారేఖ యూకేలోని ఎన్‌హెచ్‌ఎస్ ఏటా దాదాపు 1,500 మంది 'మల్టిపుల్ మైలోమా' రోగులకు ఈ చికిత్సను అందిస్తుంది. మల్టిపుల్ మైలోమా అనేది తీవ్రమైన రక్తం క్యాన్సర్. దీనికి ప్రస్తుతం చికిత్స లేదు. ఈ ఔషధాన్ని ఇతర క్యాన్సర్ మందులతో కలిపి ప్రతి మూడు వారాలకు ఒకసారి ఇంజెక్షన్ ద్వారా ఇస్తారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ హెల్త్ అండ్ కేర్ ఎక్సలెన్స్ ఈ ఔషధాన్ని ఆమోదించిన తర్వాత ఈ నిర్ణయం వెలువడింది. ఈ ఆమోదం క్యాన్సర్ చికిత్సలో ఒక ముందడుగుగా పరిగణించ బడుతోంది, ముఖ్యంగా ప్రామాణిక చికిత్సలకు స్పందించని లేదా వ్యాధి తీవ్రమైన దశకు చేరుకున్న రోగులకు ఇది ఎంతో ప్రయోజనకారి.NHS ఇంగ్లాండ్ జాతీయ క్యాన్సర్ క్లినికల్ డైరెక్టర్ పీటర్ జాన్సన్ మాట్లాడుతూ, "మైలోమా ఒక ప్రమాదకరమైన రక్తం క్యాన్సర్. అయితే, కొత్త టార్గెటెడ్ థెరపీలను ప్రవేశపెట్టిన తర్వాత రోగుల పరిస్థితిలో క్రమంగా మెరుగుదల కనిపించింది.ఈ కొత్త చికిత్సతో ఇంగ్లాండ్‌లోని రోగులు ముందుగా లబ్ధి పొందడం సంతోషం గా ఉంది. ఇది క్యాన్సర్‌ను చాలా సంవత్సరాల పాటు అదుపులో ఉంచే సామర్థ్యాన్ని కలిగి ఉంది" అని అన్నారు.ఆశాజనకమైన ఫలితాలు ట్రయల్స్‌లో 'బొర్టెజోమిబ్', 'డెక్సామెథాసోన్'తో కలిపి వాడినప్పుడు, ఈ ఔషధం క్యాన్సర్ వ్యాప్తిని సగటున మూడు సంవత్సరాలు ఆలస్యం చేసింది. సాధారణంగా ఉపయోగించే 'దరట్యుముమాబ్' వంటి చికిత్సలు తీసుకున్న రోగులలో వ్యాధి ఒక సంవత్సరంలోనే తీవ్రమైంది.షెఫీల్డ్‌కు చెందిన 60 ఏళ్ల పాల్ సిల్వెస్టర్ లాంటి వారికి ఈ కొత్త ఔషధం జీవితాన్ని మార్చివేసింది. 2023లో మల్టిపుల్ మైలోమాతో బాధపడుతున్న ఆయనకు, మొదటి చికిత్స విఫలమైన తర్వాత రాయల్ హాలమ్‌షైర్ ఆసుపత్రిలో ఒక ప్రారంభ యాక్సెస్ ప్రోగ్రామ్ ద్వారా ఈ ఔషధం అందింది. "ఈ చికిత్స నా జీవితంలోకి ఆశలను తిరిగి తెచ్చింది. ఇది అద్భుతంగా పనిచేసింది – మొదటి డోస్ తీసుకున్న రెండు లేదా మూడు వారాలలోనే నేను ఉపశమనం పొందాను" అని సిల్వెస్టర్ తెలిపారు.ఇతర చికిత్సా పద్ధతులు విఫలమైన రోగులకు ఈ థెరపీ ముఖ్యంగా ఆశాజనకంగా ఉందని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. మొదటి దశ చికిత్సలకు స్పందించని లేదా వ్యాధి తీవ్రమైన వారికి ఈ ఔషధాన్ని అందిస్తారు.రక్తం క్యాన్సర్ చికిత్స భవిష్యత్తు రోగుల హక్కుల సంఘాలు కూడా ఈ పరిణామాన్ని స్వాగతించాయి. మైలోమా యూకే డైరెక్టర్ షెలాగ్ మెకిన్‌లే మాట్లాడుతూ,

ఈ ఆమోదం ఒక పెద్ద విజయం అని అన్నారు. "గత సంవత్సరం నుండి ఈ చికిత్సను ఆమోదించడానికి మేము తీవ్రంగా కృషి చేస్తున్నాం. ఇది వేలాది మంది మైలోమా రోగుల జీవితాలను మారుస్తుందని మాకు తెలుసు" అని ఆమె తెలిపారు."అత్యాధునిక 'ట్రోజన్ హార్స్' సాంకేతికతను స్వీకరించడం ద్వారా, NHS దేశవ్యాప్తంగా రక్తం క్యాన్సర్ రోగులకు కొత్త ఆశను అందిస్తోంది" అని ఆరోగ్య మంత్రి కరీన్ స్మిత్ పేర్కొన్నారు. పరిశోధనలు కొనసాగుతున్న కొద్దీ, రాబోయే సంవత్సరాల్లో మైలోమా వంటి రక్తం క్యాన్సర్‌లకు చికిత్స అందించే విధానాన్ని 'బెలాంటామ్యాబ్ మాఫోడోటిన్' మార్చవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

# కుప్పం శిరీష నిందితులను కఠినంగా శిక్షించాలి: చంద్రచర్లహరి :డిమాండ్

**అనంతపురం :** నిన్నటి రోజున కుప్పం నారా యణపురం లో జరిగిన మహిళను అప్పున్నారని చెట్టు కట్టేసి కొట్టిన దుర్ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలని నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రాచర్ల హరి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలను దాడులను అరికట్టలేని ప్రభుత్వం ఉన్నతాధికారులు మారణకాండను అరికట్ట లేకపోవడం నిజంగా శోచనీయమని ప్రజాస్వామ్యం లో భర్త అప్పు చేస్తే వారిని చెట్టుకు కట్టేసి దుర్మార్గంగా ఐదు సంవత్సరాలు బిడ్డ కన్న కొడుకు ఏడుస్తున్న కాళ్లు పట్టుకున్న కనికరించకుండా ఏడుస్తుంటే చెట్టుకు కట్టేసి కొట్టడం రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుంది అని తెలిపారు.రాష్ట్రంలో మహిళలపై దాడులు అత్యాచారాలు అరికట్ట లేకపోతే ప్రజలందరూ తిరగబడతారని హెచ్చరించారు.అత్యంత పాసవికంగా సభ్య సమాజం తలదించుకునేలా ప్రజాస్వామ్య అపహస్యమయ్యేలా సాక్షాత్తు ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కుప్పంలో జరిగిన దుర్ఘటన పై విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో ఇలాంటి జరగకుండా చర్యలు చేపట్టాలని బహుజన సంఘాల ఆధ్వర్యంలో హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నగర కార్యదర్శి లబ్బే ముత్యాలప్ప ఎం హెచ్





పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పసులూరు ఓబులేసు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి సిపిఐ ఎమ్మెల్యే కార్యదర్శి వేమన ,జై భీమ్ పార్టీ నరేష్,రైతు కూలి సంఘం కృష్ణ ,పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర, జై భీమ్ పార్టీ చందు నాయక్,ఎమ్మార్పీఎస్ కేపీ వెంకటనారాయణ,బహుజన యువ సేన శశికుమార్,ఓబుల్‌రాజు,గుత్తిరాము, పవన్ కుమార్,దస్తగిరి మంజునాథ్ ముస్తూరు మంజు తదితరులు పాల్గొన్నారు.

# మార్పులతో నగర రూపురేఖలు మార్చాలి

**కర్నూలు నగరపాలక అధికారులతో మంత్రి టీజీ భరత్**
**ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాలపై సమీక్ష**
**అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి**
**బ్యానర్లు, పోస్టర్లు అతికించడం మానుకోకపోతే కేసులు**

**కర్నూలు జిల్లా :** నగర రూపురేఖలు మార్చేందుకు అవసరమైన మార్పులు చేపట్టి,కర్నూలును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్, నగరపాలక అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించారు.ముందుగా గుత్తేదారులతో మాట్లాడారు.అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని,లెస్‌లకు 5% కంటే ఎక్కువ పోవద్దని సూచించారు.5% కంటే ఎక్కువ లెస్‌లకు టెండర్ వేసిన పనుల పై, క్వాలిటీ కంట్రోల్ బోర్డు ద్వారా నాణ్యత ప్రమాణాలు తనిఖీలు చేశాకే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.అదే విధంగా పనులు దక్కించుకుని ప్రారంభించకుండా జాప్యం చేస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మంత్రి హెచ్చరించారు.అనంతరం పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో, ప్లానింగ్ కార్యదర్శులతో మాట్లాడారు. నగరాన్ని సుందరంగా, అందంగా ఉండాలంటే పట్టణ ప్రణాళిక సిబ్బంది పర్యవేక్షణ చాలా కీలకమైనదన్నారు. ఆక్రమణలు ఉపేక్షించొద్దని, దీనిపై పైస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వెండర్స్ జోన్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, బహిరంగ ప్రదేశాల రహదారులపై తోపుడు బండ్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నగరంలో వీధి వ్యాపారులు ఎంతమంది ఉన్నారో, అనుమతులు ఎంత మంది తీసుకున్నారో వంటి వివరాలను వారంలోగా తనకు అందజేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువ ఉన్న ప్రదేశాల్లో రహదారుల ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆలస్యం చేయొద్దని స్పష్టం చేశారు. రహదారులపై, కూడళ్లపై బ్యానర్లు, పోస్టర్లు అతికించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత వ్యక్తులు జరిమానాతో వినకపోతే, కేసులు నమోదు చేసేందుకు వెనకాడొద్దని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించే ఆక్రమణలు తక్షణమే తొలగించాలని, ముఖ్య మైన ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు అన్వేషించి వెండర్ జోన్స్ ఏర్పాటు చేయాలని



ఆదేశించారు.ప్రాంతాలు సుందరంగా తీర్చి దిద్దేందుకు, క్షేత్ర స్థాయిలో ఉన్న సిబ్బంది ప్రణాళిక రూపొందించాలని, అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, కార్పొరేటర్ పరమేష్, డిఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదోనిలో అభివృద్ధి మొదలైంది : ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

**ఆదోని :** ఆదోనిలో అభివృద్ధి మొదలైందని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గారు అన్నారు. మంగళవారం ఆదోని పట్టణంలో బాలికల సాంఘిక సంక్షేమ హాస్టలను మరమ్మత్తులు చేసి ఎమ్మెల్యే పార్థసారథి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాంఘిక సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సాధించి హాస్టల్లో విద్యార్థులకు అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలు కల్పించేటువంటి ప్రయత్నంలో భాగంగా ఆదోని బాలికల కళాశాల సాంఘిక సంక్షేమ హాస్టలకు 36 లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేయించామని, బాలుర సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు దాదాపు 32 లక్షల రూపాయలు తో అభివృద్ధి కార్యక్రమాలను చేయించామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గారు తెలియజేశారు.గత



ప్రభుత్వము అనేక సంవత్సరాలుగా సాంఘిక సంక్షేమ హాస్టలను నిర్లక్ష్యానికి గురి చేశాయనిప్రభుత్వం రాగానే సాంఘిక సంక్షేమ హాస్టలను అభివృద్ధిలోకి తీసుకువచ్చి విద్యార్థులకు అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. మేము మరమ్మత్తులు చేసిన అనంతరం 150 మందితో ఉన్న హాస్టల్లో ఇప్పుడు దాదాపు 200 మంది విద్యార్థులకు అవసరమైనటువంటి వస్తువులు కల్పించామని ఈ హాస్టల్ లో ఎంతో అందంగా తయారు చేశామని వెంటనే ఈ హాస్టల్లో అడ్మిషన్లు తీసుకొని బాగా చదువుకొనీ అభివృద్ధి లోకి రావలసిందిగా ఎమ్మెల్యే పార్థసారథి గారు కోరారు.నేను ఎమ్మెల్యే అయిన తర్వాత మంత్రులతో మాట్లాడి,అధికారులతో మాట్లాడి, అసెంబ్లి లో మాట్లాడి ఒక్క ఆదోనిలోనే సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు దాదాపు ఒక కోటి 15 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేయించానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదోని మున్సిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి గారు, ఆదోని మున్సిపల్ కమిషనర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ,వార్డెన్లు పాల్గొన్నారు.

# ఆదోని పట్టణంలో అంబేద్కర్ భవనంలో కార్మిక కర్షక సమావేశం జరిగినది

**ఆదోని :** ఈ సమావేశంలో భారత రైతుకుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కే ప్రసాద్ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి కే నరసన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము సూపర్ సిక్స్ పథకాలను వృద్ధులకు పింఛన్లు అమలు చేశారు ఉచిత ఇసుక సంవత్సరానికి మూడు సిలిండర్లు సక్రమంగా ప్రజలకి అమలు చేయలేదు ఇప్పుడు మరి తల్లికి వందనము గొప్పలు చెప్పుకుంటున్నారు ఉద్యోగాలు ఇవ్వకపోతే ఉద్యోగాలకు 3000 రూపాయలు ఇస్తామన్నారు రైతులకు పెట్టుబడి సాయం 20000 ఇస్తామని చెప్తున్నారు మహిళకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సంవత్సరానికి 1500 రూపాయలు 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు కొత్త పింఛన్లు అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేశారు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు స్థలము గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలము ఇస్తామన్నారు ఇంతవరకు ఇవ్వకుండా ప్రజలకు మోసం చేశారు కరెంటు చార్జీలు పెంచబోమని చెప్పి కరెంటు చార్జీలు పెంచారు దీనివల్ల ప్రజలకు పెనుభారం మోపారు కూటమి ప్రభుత్వము ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అమలు చేయకుండా కూటమి ప్రభుత్వము సంబరాలు చేసుకుంటున్నారు ఈ హామీలు హమలపరుచుటకు ప్రజలు రైతులు విద్యార్థులు మహిళలు ఐక్యమత్యముగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది ఈ





కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు బి ఏసేపు అయ్యప్ప జిల్లా నాయకులు కే అనీఫ్ తదితరులు పాల్గొన్నారు

# అనువర్తిత గణితంలో బూర్గుల హారికకు పీహెచ్ డీ

**పటాన్ చెరు :**హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని హారిక బూర్గుల డాక్టరేట్ కు అర్హత సాధించారు. హైబ్రిడ్ నియర్ ఆల్జీబ్రా, న్యూట్రోసోఫిక్ నియర్ ఆల్జీబ్రాలోని కొన్ని అంశాలపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.నరసింహ స్వామి మంగళవారం ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ హారిక చేసిన అత్యుత్తమ పరిశోధన ఈ రంగానికి విలువైన అంతర్దృష్టులను జోడిస్తుందని, గణిత శాస్త్రాల పురోగతికి గణనీయంగా దోహదపడుతుందని తెలిపారు. ఆమె సూక్ష్మమైన పని బీజగణిత నిర్మాణాల రంగంలో మరింత అన్వేషణ, అనువర్తనానికి కొత్త మార్గాలను తెరుస్తుందన్నారు. డాక్టర్ హారిక సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు. గీతం విద్యా



నైపుణ్యాన్ని పెంపొందించి, మద్దతు ఇవ్వడమే గాక, జ్ఞానం, ఆవిష్కరణల వృద్ధికి దోహదపడే పరిశోధనలను ప్రోత్సహిస్తోందని తెలియజేశారు.

# వర్షాకాలంలో వేప ఆకుతో ఇలా చేస్తే చాలు.. ఆ సమస్యలకు చరమగీతం..

ఆకులు, కాయలు, బెరడు, కలప సహా మొత్తం ఔషధ గుణాలు దాగి ఉన్న ప్రకృతి ప్రసాదించిన వరం వేప చెట్టు. వేప పుల్లలతో పళ్లు తోముకోవడం వలన నోరు పరిశుభ్రమవడమే కాకుండా.. ఆరోగ్యంగానూ ఉంటారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వేప ఆకులు చర్మ సమస్యల నివారణలో అద్భుతంగా పని చేస్తుంది. వేపను అనేక ఆయుర్వేద ఔషధాలలో ఉపయోగిస్తున్నారు. చర్మ సౌందర్య ఉత్పత్తులలోనూ ఉపయోగిస్తున్నారు.ముఖ్యంగా వర్షాకాలంలో అనేక సమస్యల నుండి కాపాడుతుంది. వేప వలన కలిగే మరిన్ని ప్రయోజనాలు ఇప్పుడు చూద్దాం.చర్మ సమస్యల నివారణ కోసం వేప: వర్షాకాలంలో సాధారణం వచ్చే చర్మ సమస్యలు దురద, దద్దుర్లు, మొటిమలు. వేప ఆకులు ఈ సమస్యల నుండి మీకు చాలా వరకు ఉపశమనం కలిగిస్తాయి. ఇందుకోసం 12 నుంచి 15 ఆకులను ఒక లీటరు నీటిలో కలిపి అరగంట పాటు మరిగించి సాధారణ నీటిలో కలుపుకుని స్నానం చేస్తే చర్మానికి సంబంధించిన అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తొలగి



పోతాయి.మధుమేహం నివారణిగా వేప ఆకు: వేపలో ఫ్లేవనాయిడ్స్, టెర్పెనాయిడ్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. వేపలో రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు ఉన్నాయి. వీటి ఆకులను క్రమం తప్పకుండా తీసుకుంటే రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు గోళ్లు, మొటిమలు మొదలైన అన్ని సమస్యలను నివారిస్తుందిఉదర సమస్యలు దూరం: వేపలో ఉండే యాంటీ ఫంగల్ లక్షణాలు కారణంగా ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని కాపాడుతుంది. వీటిని నిత్యం తీసుకోవడం వల్ల కడుపులో నులిపురుగుల సమస్య ఉండదు. వేప ఆకులు అసిడిటీ, ఆకలి లేకపోవడం వంటి సమస్యలను కూడా దూరం చేస్తాయి. దీని వినియోగం కారణంగా జీర్ణవ్యవస్థను మెరుగుపడుతుంది. మొటిమల సమస్యకు చెక్: శరీరంలో ఏ ప్రదేశంలోనైనా కురుపుల లేదా మొటిమల సమస్య ఉంటే వేప ఆకులతో పాటు దాని బెరడును రుబ్బి ఆ ప్రదేశంలో రాయాలి. కొద్ది రోజుల్లో ఆ సమస్య తొలగిపోతుంది.వైరల్ ఫీవర్ నియంత్రణ కోసం వేప ఆకులు: వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు కాలానుగుణ జబ్బులను నివారిస్తుంది. జ్వరం, వైరల్ ఫీవర్ మొదలైన సమస్యలను తొలగించడంలో వేప సహాయపడుతుంది. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్‌లో కూడా వేప ఆకులు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. శ్వాసకోశ సమస్యలు నుంచి ఉపశమనం:వేపలోని యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శ్వాస సంబంధిత సమస్యలను దూరం చేయడంలో సహాయపడతాయి. దగ్గు, ఊపిరితిత్తులకు సంబంధించిన ఇతర శ్వాసకోశ సమస్యలను కూడా వేప దూరం చేస్తుంది.

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

బుధవారం, జూన్ 18 2025



www.prajaveekshanam.in

## ఆంధ్ర- ఒడిశా సరిహద్దుల నాటు సారా స్థావరాలపై దాడులు...



**కురుపాం నియోజకవర్గం :జూన్ 17**

నవోదయం 2.0 లో భాగంగా మన్యం జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీ నాథుడు ఆదేశాల మేరకు మంగళవారం ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో ఎక్సైజ్ శాఖ సిబ్బంది సంయుక్తంగా దాడులు చేశారు. సరిహద్దు ప్రాంతా లైన కెరడ, సుళువ, వలవ తదితర గ్రామాల్లో అక్రమంగా నాటు సారా తయారు చేస్తున్నట్లు ముందస్తు సమాచారంతో ఆంధ్ర, ఒడిశా ఎక్సైజ్ శాఖ సిబ్బంది సంయుక్తంగా దాడులు చేశారు.ఈ దాడుల్లో 100 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. 3500 లీటర్ల బెల్లం ఊటాను ధ్వంసం చేస్తున్నట్లు కురుపాం ఎక్సైజ్ సి.ఐ.పి శ్రీనివాసరావు తెలిపారు. అంతేకాకుం డా అక్రమంగానాటు సారా తయారుచేసిన, విక్రయాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో జిల్లా ఏ ఈ ఎస్ పి జీవన్ కిషోర్, డిటిఎఫ్ సి.ఐ.ఎస్ శేఖర్ బాబు, సాలూరు, బొబ్బిలి, కురుపాం, రాయగడ ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీబీ అధికారుల వలలో అవినీతి చేప చిక్కింది..



**మార్కాపురం :జూన్ 17,**

మార్కాపురం ఇరిగేషన్ కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు ఒక కాంట్రాక్టర్ నుండి 30 వేల రూపాయిలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారు లు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఏసీబీ ఒంగోలు డీఎస్పీ ఎస్ శిరీష మీడియాకు వివరించారు. శ్రీనివాసరెడ్డి అనే కాంట్రాక్టర్ మూడు అభివృద్ధి పనులు చేశారు. పెండింగ్ బిల్లులు అప్రూవల్ చేసేందుకు సీనియర్ అసిస్టెంట్ 30 వేల రూపాయలు డిమాండ్ చేశాడు. లంచం ఇవ్వడానికి ఇష్టపడని కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దాంతో కాంట్రాక్టర్ నుండి 30 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పథకం ప్రకారం సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావును ఏసీబీ డిఎస్పీ శిరీష వలపన్ని పట్టుకున్నారు. ఈ దాడుల్లో ఏసీబీ ఇన్స్పెక్టర్లు రమేష్ బాబు, శేషు,సబ్-ఇన్స్పెక్టర్లు ప్రసాద్, మస్తాన్ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు..

## ప్రతి ఒక్కరూ యోగాను జీవితం లో భాగం చేసుకోవాలి...



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు రూరల్,జూన్ 17**

21వ తేదీన జరగనున్న అంతర్జా తీయ యోగా దినోత్సవ సన్నాహక వేడుకల్లో భాగంగా సాలూరు నియోజకవర్గం, మక్కువ మండలంలో శంబర గ్రామం వెళ్లే దారిలో వెంగళరావు సాగర్ ఏనుగు కొండ దగ్గర నిర్వహించిన యోగాంధ్ర కార్య క్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. మన జీవితంలో యోగా భాగమైనప్పుడే ఆనందకరమైన జీవితం సాధ్యమవుతుంది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖలో జరుపుకోవడం తెలుగు ప్రజల అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. జూన్ 21న జరగబోయే యోగా దినోత్సవ వేడుకలలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 5 లక్షల మంది ప్రజలు పాల్గొంటారని తెలిపారు.

## తెలంగాణకు బిగ్ రెయిన్ అలర్ట్



**తెలంగాణ :జూన్ 17,**

జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కి.మీ. వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని, కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని IMD హెచ్చరించింది. దక్షిణ ఒడిశా వద్ద ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఈ వర్షాలు కురవనున్నాయని పేర్కొంది. హైదరాబాద్‌తో సహా ఇతర జిల్లాల్లో కూడా మేఘావృతమైన వాతావరణం, తేలికపాటి వర్షాలు ఉండొచ్చునని తెలిపింది. రాష్ట్రంలో రానున్న 24 గంటల్లో అధిక ఉష్ణోగ్రత 30°C నుంచి 32°C, ఉండే అవకాశం ఉందని, కనిష్ఠ ఉష్ణోగ్రత 23°C వరకు ఉండవచ్చునని తెలియజేసింది.

## జియ్యమ్మ వలస మండల నూతన ఎమ్మార్వో గా వై.జయలక్ష్మి అధికార బాధ్యతలు స్వీకరించారు



**జియ్యమ్మ వలస మండలం:జూన్ 17**

:జియ్యమ్మ వలస మండలం నూతన ఎమ్మార్వో గా వై. జయలక్ష్మి శనివారం నాడు అధికార బాధ్యతలు స్వీకరించారు. ఈమె పార్వతీపురం ఎమ్మార్వో గా విధులు నిర్వహిస్తూ, జియ్యమ్మ వలస మండలానికి బదిలీపై విచ్చేశారు. ఇక్కడ ఎమ్మార్వో గా విధులు నిర్వహిస్తున్న చిన్నారావు కలెక్టర్ ఆఫీస్ లో ఏవోగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత అధికారులు సూచనలు, సలహాలు పాటిస్తూ నా విధులు నేను సక్రమంగా నిర్వహిస్తానని, అలాగే మండలంలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యాలయ సిబ్బంది తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆమె కోరారు. అలాగే రెవిన్యూ కు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరించుటకు నా వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు.

## వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో రాష్ట్ర డిజిపి జితేందర్ మీడియా సమావేశం

**వికారాబాద్ : జూన్ 17 :**సైబర్ నేరాలు రాష్ట్రంలో తగ్గినాయి ఇతర రాష్ట్రాల్లో పెరుగుతున్నాయి. నార్కోటిక్ నియంత్రణలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. తెలంగాణ రాష్ట్రంలో గంజాయి ఉత్పత్తి లేదు ఇతర రాష్ట్రాల నుండి మన రాష్ట్రం మీదుగా సరఫరా అవుతుంది. నకిలీ విత్తనా ల కట్టడి కోసం రాష్ట్రంలో ప్రత్యేక నిఘ బృందాలు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ చర్యలు తీసుకుం టుంది.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు




ఉత్తమమైన సేవలు అందిస్తాం 100 డయల్ ను సద్వినియోగం చేసుకోవాలి వికారా బాద్ జిల్లాలో 60 రోడ్డు ప్రమాదాల పాయింట్స్ ను గుర్తించాం. మీడియా సమావేశంలో ఐజి సత్యనారాయణ డిఐజి తఫ్సీర్ ఇక్బాల్.తెలంగాణలోని అన్ని జిల్లాలలో డిజిపి జితేందర్ పర్యటి స్తున్న నేపథ్యంలో ఈరోజు కూడా వికారాబాద్ జిల్లాకి రావడం జరిగింది పోలీసు అధికారులతో సమావేశం కావడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**పార్వతిపురం మన్యం జిల్లా. : జూన్ 17,** చంద్రబాబునాయుడు ప్రభుత్వం పేదల పక్షపాతిగా చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర గారుస్పష్టం చేశారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పార్వతీపురం మండలం పెద బొండపల్లికి చెందిన సామురవుతు నారాయణరావు కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కును అతని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర మంగళవారం టిడిపి పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టసుఖాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను అభివృద్ధిని చేసి చూపుతున్నారని వెల్లడించారు. బాధితులు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్టకాలంలో ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే విజయచంద్ర కు ధన్యవాదాలు తెలియజేశారు. వారు



చేసిన సాయం ఎప్పటికీ మరిచిపోలేమని పేర్కొన్నారు.

## ఘనంగా సమ్మిలిత విద్య మరియు బాలికల దినోత్సవం

**ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు స్వీట్, స్నాక్స్ ఇచ్చిన స్పెషల్ ఎడ్యుకేటర్ మనసా**

**సిర్పూర్ టౌన్:జూన్ 17,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రం లోని మండల విద్యా ధికారి కార్యాలయంలో ఉన్న ప్రతేక్య అవసరాలు గల పిల్లల విద్యాలయంలో స్పెషల్ ఎడ్యుకేటర్ మానసా ప్రత్యేక అవసరా లు గల పిల్లలతో కలిసి సమ్మిలిత విద్యా మరియు బాలికల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న అట్టి సందర్భంలో స్పెషల్ ఎడ్యు కేటర్ మనస మాట్లాడు తూ! ప్రత్యేకఅవసరాలు గల పిల్లలు సాధారణ పిల్లలతో పాటు సమానంగా ఎదగాలి ఆలా ఎదగడానికి ప్రభుత్వం అన్నివిధాలా సహకరి స్తుంది అని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అలవెన్స్ లు కూడా



ఉంటాయన్నారు. మేము పిల్లలకు అన్ని విధాలా అందుబాటులో ఉంటూ సహకరిస్తామని అన్నారు. అదేవిధంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు సాధారణ పిల్లల కంటే కూడా చురుకుగా ఉంటారని ఈ పిల్లల పైన ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని అన్నారు. సి,డబ్ల్యూ, ఎస్,ఎన్ పిల్లల ను మంచిగా తీర్చిదిద్దితే మెరుగైన ఫలితాలు వస్తాయి అన్నారు.



అనంతరం పిల్లల తో కేక్ కట్ చేయించారు.స్వీట్ తో స్నాక్స్ ఇవ్వడం వల్ల పిల్ల లు ఉత్సాహంతో ఆనం దంగా, ప్రతేక్య విద్యాల యంలో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఎడ్యుకేటర్ మానస ప్రత్యేక అవస రాలు గల పిల్లలు మరియు వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఎడ్యుకేటర్ సంధ్యారాణి, దాసరి మౌనిక ఆధ్వర్యంలో సమ్మిలిత విద్య మరియు బాలికల దినోత్సవం

**సమ్మిలిత విద్య మరియు బాలికల దినోత్సవం ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి పాసాల జయరాజు**

**చింతల మానేపల్లి: జూన్ 17,**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని చింతల మానేపల్లి మండలంలో ఉన్న (ఐఇఆర్పి) ప్రతేక్య అవసరాలు గల పిల్లల విద్యాలయంలో స్పెషల్ ఎడ్యుకేటర్ సంధ్యారాణి మౌనిక ఆధ్వర్యంలో సమ్మిళిత విద్య,బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంఈఓ పాసాల జయరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని స్పెషల్ ఎడ్యుకేటర్ మౌనిక సంధ్యారాణి బాబాసాగర్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు సత్యనారా యణ ప్రాథమికోన్నత పాఠశాల హెడ్మాస్టర్ విలాస్ లతో కలిసి సమ్మిళిత విద్య బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం హెడ్మాస్టర్లు సత్యనారాయణ,విలాస్ ఎంఈఓ పాసాల




జయ రాజు మాట్లాడుతూ! ప్రత్యేకఅవసరాలు గల పిల్లలు సాధారణ పిల్లలతో పాటు సమానంగా ఎదగాలి ఆలా ఎదగడానికి ప్రభుత్వం అన్నివిధాలా మీకు సహకరిస్తుంది అని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అలవెన్స్ లు కూడా ఉంటాయన్నారు. మా తరపున అన్నివిధాలా మీకు అందుబాటు లో ఉంటూ సహకరిస్తాము అని అన్నారు.అదేవిధంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు సాధారణ పిల్లల కంటే కూడా చురుకుగా ఉంటారని ఈ పిల్లల పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని అన్నారు.సిడబ్ల్యూ ఎస్,ఎన్ పిల్లలను మంచి గా తీర్చిదిద్దితే మెరుగైన ఫలితాలు వస్తాయి అన్నా రు. అనంతరం పిల్లలతో కేక్ కట్ చేయించారు. వారితో కలిసి ఆనందాన్ని ఆస్వాదించారు. ప్రత్యక్ష అవసరాలు గల విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, కలర్ పెన్సిల్ లు, నోట్ బుక్స్ లు బహుకరించారు ఈ కార్యక్రమంలో దుబ్బ గూడ ప్రధానోపాధ్యాయు లు, ప్రాథమికోన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయు రాలు కవిత,ఉపాధ్యాయు లు మురళి,ప్రత్యేక అవస రాలు గల పిల్లలు మరియు పిల్లల తల్లిదండ్రులు తది తరులు పాల్గొన్నారు.

## కుప్పం మహిళ శిరీషను ఫోన్‌లో పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటన....**
**పిల్లల చదువుకు హామీ**
**అన్ని విధాలా అండగా ఉంటానని,**
**ధైర్యంగా ఉండాలని సిఎం భరోసా**

**చిత్తూరు జిల్లా, కుప్పం : జూన్ 17,** చిత్తూరు జిల్లా ,కుప్పం మండలం, నారాయణపురం గ్రామంలో అప్పు తీర్చలేదని చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించిన ఘటనలో బాధితురాలు శిరీషతో సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఫోన్‌లో మాట్లాడి శిరీషను పరామర్శించి, ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎప్పుడైనా వారి నుంచి వేధింపులు ఎదురయ్యాయా అని అడిగారు. పలు సందర్భాల్లో తమను ఇబ్బందిపెట్టారని ఆమె చెప్పారు. ఈ ఘటనలో పిల్లలు, తాను భయపడుతున్నామని ముఖ్యమంత్రికి బాధితురాలు గోడు వెళ్లబోసుకుంది. ఇటువంటి ఘటన దురదృష్టకరమని, ఇలాంటి వాటిని సహించే ప్రసక్తే లేదని సిఎం స్పష్టం చేశారు. మానవత్వం లేకుండా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చానని సిఎం అన్నారు. శిరీష పిల్లలు ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. వారిని బాగా చదివించాని సూచించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని.... ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. అప్పుల బాధ, ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలను చదివించుకోవడానికి ఇబ్బంది పడుతున్న శిరీష పరిస్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి...అప్పటికప్పుడు ఆమెకు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ముగ్గురు పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని శిరీషకు ఫోన్‌లో సిఎం హామీ ఇచ్చారు. ఘటన, తదనంతర పరిణామాలపై తనకు నివేదిక ఇవ్వాలని, బాధిత కుటుంబానికి అందుబాటులో ఉండి అవసరమైన సాయం పూర్తిగా అందేలా చూడాలని సియం అధికారులను ఆదేశించారు.



## కాల్ నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పత్రాలు అందజేత

**-దిశలవారీగా నిరుపేదలైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం- కాంగ్రెస్ పార్టీ చెన్నారావుపేట మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్.**



**చెన్నారావుపేట: 16 జూన్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కాల్ నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పత్రాలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందజేసిన చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్.పత్రాలు అందజేసిన అనంతరం పలు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు దిశలవారీగా మంజూరు చేస్తామని తెలిపారు. మొదటి విడతలో ఎంపికైన లబ్ధిదారులందరూ త్వరగా అధికారుల సూచనలతో ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆవుల రాములు, కాల్ నాయక్ తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమ్లోతు గోవిందు, ఉప్పునూతల లింగమూర్తి చారి, లౌడియ తిరుపతి, లౌడియ స్వామి, లౌడియా నరసింహ, ఆంగోత్ రవి, ఆంగోదు బద్రు, గుగులోతు నరసింహ, గుగులోతు మంగమ్మ, బద్రు, లౌడ్య కవిత, భూలోతు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు, కమిటీ సభ్యులకు, మేస్త్రీలకు అవగాహన సదస్సు ఏర్పాటు

**-ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద...**



**నర్సంపేట: 16 జూన్** వరంగల్ జిల్లా,నర్సంపేట పట్టణ కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు, కమిటీ సభ్యుల కు, మేస్త్రిలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సం పేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ: నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా 3176 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు అందజేసినట్లు తెలిపారు.మరో 3,000 ఇండ్లు త్వరలో ఇవ్వనున్నట్లు ప్రకటించారు.ఇండ్ల నిర్మాణానికి మొరం (మట్టి) సమస్య లేకుండా లబ్దిదారులు తహసీల్దార్లకు దరఖాస్తు పెట్టి అనుమతి తీసుకొని మొరం ఏర్పాటు చేసుకోవాలని, మేస్త్రిలకు అధిక మొత్తంలో ఉపాధి దొరుకుతుందని, వారు కూడా లబ్ధిదారులకు ఇబ్బందులకు గురి చేయకుండా లబ్దిదారులకు, ప్రభుత్వానికి సహకరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి దిశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

## జీవో నంబర్ 49ను రద్దు చేయాలని తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన బీజేపీ పార్టీ నాయకులు



**కొమరం భీమ్ జిల్లా, బెజ్జూరు : జూన్ 17,** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జుర్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు జాడి తిరుపతి అద్వర్యం లో తహసీల్దార్ కార్యాలయం లో జిఓ నంబర్ 49 ( కొంరంభీమ్ టైగర్ కంజర్వేషన్ ) ను రద్దు చెయ్యాలని, తహసీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం జిఓ నంబర్ 49 ప్రతులను భాజపా నాయకులతో కలిసి దహనం చేసి. కాంగ్రెస్ డౌన్ డౌన్. జిఓ నంబర్ 49 ను రద్దు చెయ్యాలని అంటు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాడి తిరుపతి. మాజీ మండల అధ్యక్షులు జాడి డిగంబర్. వసి ఉల్లాఖాన్. గిరిజన నాయకులు మెస్రం రాజారామ్. సామల తిరుపతి. కోర్తె తిరుపతి. గూడ రాజేశ్వర్. ఎల్కరి సంజు. కిషన్ గోపాల్. బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పోలీసు బందోబస్తు నడుమ ఆలయ భూముల సర్వే



**గుర్రంపోడు: జూన్ 17,** నల్గొండ జిల్లా గుర్రం పోడు మండలం కొప్పోల్ గ్రామంలో దేవాలయ భూములు కబ్జాకు గురైన నేపథ్యంలో సర్వే చేసి హద్దు రాళ్ళు పాతాలని గత కొంత కాలంగా గ్రామ యువకులు పోరాటం చేస్తున్నారు. దీంతో స్పందించిన అధికారులు మంగళవారం ఆలయ భూములకు సర్వే చేపట్టారు.ఎలాంటి వివాదాలు జరగకుండా పోలీసు బందోబస్తు నడుమ చేపట్టిన సర్వే కార్యక్రమంలో సర్వేయర్లు రామ నర్సయ్య, మహేష్,ఎస్సై పసుపులేటి మధు,ఆలయ చైర్మన్ అయితగోని పరమేష్ గౌడ్, గ్రామ పెద్దలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం




**కల్వకుర్తి:జూన్ 17,** తెలంగాణ మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ 11 వ అవిర్భావ దినోత్సవం మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు..కామ్రేడ్ మైకేల్ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ జెండాను సీనియర్ కామ్రేడ్ సంపత్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ మెడికల్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్స్ స్వప్న,ఉదయ్, నర్సింగ్ ఆఫీసర్ జాయ్ మెర్సీ,సునీత, బాలమణి, అనిత, వసంత, ప్రభావతి, ప్రేమలత,విజయ్ లక్ష్మి, జూని యర్ అనలిస్టు కవిత,కావ్య,ల్యాబ్ టెక్నిషన్ రహీమ్, రఘు,శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన అమ్మ మాట, అంగన్వాడీ బాట కార్యక్రమం



**కల్వకుర్తి:జూన్ 17,** వేసవి సెలవుల తర్వాత అంగన్వాడీ కేంద్రాల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం అమ్మ మాట, అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని వారం రోజుల పాటు నిర్వహించింది.కల్వకుర్తిపట్టణంలోని బాల్ రామ్ నగర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాలలో అమ్మ మాట,అంగన్వాడీ బాట ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ భాగ్యమ్మ, తహశీల్దార్ ఇబ్రహీం,మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ హాజరయ్యారు. అనంతరం వారికి సుప్రవైజర్ లు స్వాగతం పలికారు.కార్యక్రమంలో చిన్నారులకు అక్షర భ్యాసం,అన్న ప్రసాద వంటి పలు రకాల కార్యక్రమాలు నిర్వహించి,విద్యార్థులను అంగన్వాడీ కేంద్రాలకు పంపిం చాలని సూచించారు. విద్యార్థులతో సరదాగా గడిపి,వారితో పాటు భోజనం చేశారు. కార్యక్రమంలో సుప్రవైజర్ లక్ష్మీదేవి,జ్యోతి,రషీదా బేగం అంగన్వాడీ టీచర్లు అలివేలు, సుజాత,పద్మ,నిర్మల,అరుణ,ఫాతిమా,కృష్ణవేణి,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## కుంకి ఏనుగుల కొరకు ఆవాసం సిద్ధం చేస్తున్నాం...

**జిల్లా అటవీ శాఖ అధికారి జి. ఏ. పి. ప్రసున్న.**





**పార్వతీపురం మన్యం జిల్లా:జూన్ 17,** పార్వతీపురం మన్యం జిల్లా లో కుంకి ఏనుగుల సంరక్షణ కొరకు ప్రత్యేకమైన ప్రదేశాన్ని సిద్ధం చేస్తున్నామని జిల్లా అటవీ శాఖ అధికారి జి.ఏ.పి ప్రసన్న మంగళవారం తెలియజేశారు. జిల్లాలో ఏనుగులు వలన పంట నష్టం తగ్గించడానికి, జంతు సంఘర్షణను పరిష్కరించడానికి గత ఏడేళ్ల గా కుంకి ఏనుగులను జిల్లాకు తీసుకువచ్చేందుకు, జిల్లా అడవి శాఖ నిజాయితీగా ప్రయత్నాలు చేసిందన్నారు. కుంకి ఏనుగుల సంరక్షణ కొరకు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి అన్నారు.

## ఫీజుల పేరుతో వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**సమాచార హక్కు రక్షణ చట్టం- 2005 సూర్యాపేట జిల్లా వర్కింగ్ అధ్యక్షులు కాంపాటి సందీప్.**



**సూర్యాపేట జిల్లా మఠంపల్లి : జూన్ 17** సమాచార హక్కు రక్షణ చట్టం -2005 సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందీప్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ.. విద్యార్థిని -విద్యార్థుల అడ్మిషన్ కోసం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తిరుగుతున్న సందర్భంగా తల్లిదండ్రులు గమనించాల్సిన విషయం ఏమిటంటే గవర్నమెంట్ నుండి గుర్తింపు పొందిన పాఠశాలలో బోధించే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు కనీస విద్యార్హతలు ఉన్నాయా లేదా? అదేవిధంగా విద్యను బోధించే ఉపాధ్యాయుల యొక్క ఫోటోలు వారి యొక్క వివరాలు విద్యార్హత లు నోటీస్ బోర్డుపై ఉంచాలని నియమాలను పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని గ్రహించాలి.మరుగుదొడ్లు, ప్లే గ్రౌండ్, ఫైర్ సేఫ్టీ, బాల్కానికి చుట్టూ గ్రిల్స్ ఉన్నాయా లేదా అని అడ్మిషన్ పొందే సమయంలో తప్పనిసరిగా ఇవన్నీ వసతులు ఉన్నాయా లేవా అని గమనించాలి,మీ పిల్లల భవిష్యత్ ఆగం చేయొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ ఫీజుల పేరుతో విద్యను వ్యాపారం చేసుకుంటూ ధనార్జనే ధ్యేయంగా ప్రైవేట్ పాఠశాలల పనితీరు ఉందని. ప్రైవేటు పాఠశాలలో స్కూల్ ఫీజు ఏ తరగతికి ఎంత ఉందో పట్టిక ఏర్పాటు చేయాలని అలా ఏర్పాటు చేయని ప్రైవేట్ పాఠశాలలపై ఎంఈఓ, డీఈఓ స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకొని తల్లిదండ్రులకు, విద్యార్థిని -విద్యార్థులకు న్యాయం చేయాలని అలాగే విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని పత్రిక ముఖంగా తెలియజేశారు.ప్రస్తుత జనరేషన్ తల్లిదండ్రులు తమ పిల్లలకు మెరుగైన చదువులు అందించాలనే లక్ష్యంతో కడు బీదవాడైనా సరే తమ పిల్లలకు నాణ్యమైన చదువులందించేందు కు కడుపు మాడ్చుకొని అప్పులు చేస్తున్నారు. నాణ్యమైన చదువుల కోసం ప్రైవేట్ స్కూల్ బాట పడుతున్నారు. ఇందుకు కారణం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంతకు ముందులాగా విద్య బోధించడంలేదని, ప్రభుత్వ ఉపాధ్యాయులు సుమారు 35 వేల నుండి లక్ష ఇరవై వేల వరకు జీతాలు తీసుకుంటూ వారి పిల్లల్ని మాత్రం ప్రైవేట్ స్కూళ్లకి పంపడం, బడుగు బలహీన వర్గాలైన నిరుపేద పిల్లలను ప్రభుత్వ పాఠశాల లకు పంపాలని బడిబాట కార్యక్రమాలు నిర్వహించటం ఎంత వరకు న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తప్పనిసరిగా తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చదివించినట్లయితే బాధ్యతాయుతమైన ఉంటుందని, సామాన్యు లకు కూడా ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఏర్పడుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన రీతిలో ఇంగ్లీష్ మీడియం బోధన అందుబాటులో లేకపోవడం, సిబ్బంది కొరత, సరైన మౌలిక వసతుల లేమి, దూరం నుండి వచ్చే పిల్లలకు రవాణా సౌకర్యాలు లేకపోవడం కూడా ప్రభుత్వ పాఠశాలల మనుగడకు శాపాలుగా మారుతున్నాయి. అయితే ఈ పరిస్థితులనే అదనుగా చేసుకొని అత్యధికశాతం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్మిషన్ ఫీజు, స్కూల్ ఫీజులు, ఎగ్జామ్ ఫీజులతోపాటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, యూనిఫాం, టై, బెల్టు ఇతరత్రా రూపంలో అదనంగా వసూలు చేస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వం కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తుంది. ఈ విషయంలో ప్రభుత్వ నిబంధనలు ఉన్నట్టా? లేనట్టా? సందేహం వ్యక్తం అవుతుందని అన్నారు.

## రైతు భరోసా అన్నదాతలకు ఆత్మీయ భరోసా



**గార్ల: జూన్ 17,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుంది అని అనటానికి మరో మారు రైతులకు రైతు భరోసా అందించడం రైతన్నలకు ఆత్మీయ భరోసా అని గార్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, శంషాద్ బేగం లు అన్నారు.స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క సోమవారం ప్రొఫెసర్ జయ శంకర్ సార్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రైతులకు అండగా ఉండటం కోసం రైతు భరోసా నిధులను విడుదల చేశారని రాష్ట్రంలో సుమారు 70 లక్షల పదకొండు వేల 984 మంది రైతన్నలకు అండగా ఈ పథకం తొమ్మిది రోజులలో 9000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగడం హర్షనీయమని అన్నదాత ఆత్మగౌరవానికి అతడి చెమట చుక్కలకు ప్రజా ప్రభుత్వం ఇస్తున్న భరోసా ఇది అని భవిష్యత్తులో అభివృద్ధి ,సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని మరోమారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అధికారం లో ఉండాలని రైతన్నలందరూ కోరుకుంటున్నారని వారన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దికొండ రాము, లింగాల జెన్నయ్య , సర్వేష్ నాయక్, కోలా కుమార్ గౌడ్, భీముడు నాయక్, హరి,వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో బడిబాటలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం




**సూర్యాపేట జిల్లా, మఠంపల్లి : జూన్ 17** :మట్టంపల్లి మండలం అవరేణి కుంట తాండా లో అంగన్వాడి కేంద్రంలో అంగన్ వాడి టీచర్ వీర నారాయణమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టీచర్ మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాల పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగింది.అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం " లోపు పిల్లలు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వీరనారాయణమ్మ, ఆశ, గర్భిణీలు . ఏ ఎన్ యం, అంగన్వాడీ ఆయా,తల్లులు, కిషోర బాలికలు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొలనూరులో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**ఓదెల: జూన్ 17** :పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో బిఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చెప్పారు. కేటీఆర్ ను ఏసీబీ ప్రశ్నించడం చట్టపరమైన పనిగా గుర్తించాలని గతంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష పార్టీలపై ఎన్ని కేసులు పెట్టినారో ఆత్మ విమర్శ చేసుకోవాలని సందర్భంగా హితవు పలికారు. మండలంలోని కొలనూరు గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి ప్రజాపాలనకు మద్దతు పలికారు. రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో అనేక అభివృద్ధి పనులు ముందుకు సాగడంతో ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి పనులు చేయడం సిగ్గుచేటని సందర్భంగా వారు అభివర్ణించారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజుల శివశంకర్, వెలుపుల కిష్టస్వామి, కర్నా మోహన్ రెడ్డి, కర్ర లక్ష్మారెడ్డి, గోపు కోమల్ రెడ్డి, కర్నా భాస్కర్, అంబాల శంకర్, మకోటి లక్ష్మయ్య, గంట లక్ష్మయ్య, దేవుని రాజిరెడ్డి, గాజుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ మనిషి కంచ కట్టయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**-ప్రతి ఒక్కరూ కంచ కట్టయ్య, కంచ ఐలయ్యలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు.**




**చెన్నారావుపేట: 17 జూన్** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం,పాపయ్యపేట గ్రామానికి చెందిన కంచ కట్టయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్. సైన్స్ మనిషి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ కమిటీ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచ ఐలయ్య సోదరులు కంచ కట్టయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ %ు% రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కంచ కట్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:కంచ కట్టయ్య జీవితం చాలా గొప్పదని, గుండెకు సర్జరీ అయిన తర్వాత 46 సంవత్సరాలు ఒక స్టీల్ వాల్స్ తోని జీవించారంటే సైన్స్ చరిత్రలోనే గొప్ప విషయమని అన్నారు. ప్రజలందరూ మూఢనమ్మకాలను వీడనాడి కంచ కట్టయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నాటి నెహ్రూ నుండి రాహుల్ వరకు ప్రజలను సైన్స్ గురించి తెలియజేస్తూ వారిని చైతన్య పరిచారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున కంచ కట్టయ్యకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఓబీసీ వీరన్న యాదవ్, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులు సుభాష్, కాంపాటి వీరయ్య, ఓయూజేఏసీ నాయకులు కొంగర పాండు కురువ, కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నడి రమేష్ , వెంకట్ నాయక్,మేకల శివ, జిల్లా మండల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూమిలేని పాసుబుక్ లు ఇచ్చారు అంటూ మడవలస గిరిజనుల ఆవేదన



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 17,** సాలూరు మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ ఛాంబర్ లో సోమవారం ఉదయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) నిర్వహించగా కలెక్టర్ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలు అనేక సమస్యల పరిష్కారం కోసం అర్జీలు పెట్టుకున్నారు. అందులో ఒక విచిత్రమైన ధరఖాస్తు (అర్జీ) గిరిజన సంఘం నాయకుడు గిరిధర్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దాని సారంశం నియోజకవర్గంలో ఉన్న పాచిపెంట మండలం కేసలి పంచాయితీ మడవలస గిరిజనులకు భూహక్కు పత్రాలు ఇచ్చి భూమి ఎక్కడ ఉందో చూపించ చలేదని ఆయన వివేకులకు తెలిపారు.అలాగే గత 20 ఏళ్ల క్రితం గ్రామంలో ఉన్న 45 కుటుంబాలకు 90 ఎకరాల భూమికి అధికారులు పాసుబుక్ జారీ చేశారన్నారు. ఆ భూమిపై రైతు భరోసా అలాగే బ్యాంకు లోన్లు గిరిజనులు తీసుకున్నారని అంతేకాకుండా సంక్షేమ పథకాలు వస్తున్నాయన్నారు. కాని విచిత్రం ఇప్పటివరకు ఆ 90 ఎకరాల పొలం ఎక్కడ ఉందో తెలియదని లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన ఫలితం లేదని విచారణ వ్యక్తం చేశారు. ఆశ చావక మరలా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని ఈ సమస్యను పరిష్కరించాలని కోరామని గిరిజన సంఘం నాయకుడు గిరిధర్ తెలిపారు.మడవలస గిరిజనులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

బుధవారం, జూన్ 18 2025 | 7 | www.prajaveekshanam.in

# అప్పులు...కేసులు...దబాయింపులు !

ఉమ్మడి ఎపి రాష్ట్రాన్ని విడదీసిన తరవాత రెండు తెలుగు రాష్ట్రాల ఏర్పాటు లక్ష్యం నెరవేరిందా అంటే లేదనే చెప్పాలి. ఉమ్మడి ఎపికన్నా దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రం ఏర్పడ్డదే తమ అధికారం కోసం అన్నరీతిలో తెలంగాణలో దాదాపు పదేళ్ల పాటు టిఆర్ఎస్ లేదా బిఆర్ఎస్ రాజ్యమేలింది. ఐదేళ్లపాటు జగన్ కూడా ఎపిని సర్వనాశనం చేసి, అన్నింటా అవినీతిని జొప్పించారు. ఇలా దోపిడీ రాజ్యం నడిచింది. తెలుగు రాష్ట్రాల్లో దోపిడీని ప్రజలు పట్టించుకోకుండా పందేరాలకోసం పడిగాపులు కాస్తున్నారు. ఇక తెలంగాణలో అయితే ధనిక రాష్ట్రమంటూ అప్పులకుప్పను చేసింది. పథకాల పేరుతో డబ్బులు పందేరం చేసింది. కాళేశ్వరం పేరుతో లక్షకోట్లు గోదాట్లో పోసారు. ఇది పనికిరాని ప్రాజెక్ట్ అంటూ తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా వ్యాఖ్యానించారు. ఇది వయబుల్ కాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ పదేళ్ల కాలాన్ని పరిశీలిస్తే అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపెంకం,చేపల పెంకం, రైతుబంధు, ఈ కార్ రేసు వంటివన్నీ అవినీతికి ఆలవాలంగా ఉన్నాయి. ఇందులో పెట్టిన డబ్బులన్నీ స్వార్థానికి వాడుకున్నారు. కోట్లల్లో అవినీతి జరిగింది. దీనిపై విచారణ కూడా సీరియస్‌గా సాగడం లేదు. ఏడాదిన్నరయినా ఫోన్ ట్యాపింగ్ సహా ఏ కూసూ తేలడం లేదు. ఇవన్నీ మరచిపోయి కెటిఆర్ సవాళ్లు విసురుతున్నారు. హరీష్ రావు విమర్శలు చేస్తున్నారు. కవిత ఒంటికాలు మీద లేస్తున్నారు. మా నాయనకు



నోటీసులు ఇస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము తప్ప ఇతరులు పాలనకు పనికిరారన్న రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. నిజానికి కేసులు పెడితే ధైర్యంగా ఎదుర్కోవాలి. నిజాయితీ నిరూపించుకోవాలి. కానీ నిగగ్గదీస్తున్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారానికి సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాళ్లు విసరుతూ చట్టాన్ని అపహాస్యం చేస్తున్నారు. దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్షలకు రావాలని సవాల్ చేస్తున్నారు. సిఎం రేవంత్‌ను లై డిటెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ చేయడం ఆయన అసహనాన్ని తెలియచేస్తోంది. కుంభకోణం లేదు..లంబకోసం లేదు..లొట్టపీసు కేసు అంటూ అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారు. పదేళ్లపాటు దర్జాగా పాలన సాగించి, దగా చేసిన నేతలు ఇవాళ సవాళ్లు విసరుతున్నారు. సవాళ్లు విసిరితే ఇక చట్టాలు ఎందుకు.. కోర్టులు ఎందుకో చెప్పాలి. ఫార్ములా కార్ రేసులో తప్పు చేయలేదని అంటున్నారు. తప్పు చేయకపోతే...నేరుగా 55 కోట్లు ఎందుకు తరలించారన్నదానికి సమాధానం చెప్పాలి. నీ ఇష్టం వచ్చినట్లుగా డబ్బులు విడుదల చేసే అధికారం ఎవరిచ్చారన్నది చెప్పాలి. విచారణకు హాజరు కావడానికి మందీ మార్బలాన్ని వెనకేసుకుని రావడం ఎక్కడి ప్రజాస్వామ్యమో చెప్పాలి. కెటిఆర్ విచారణకు వెళుతున్నారా లేక ..ఏదైనా విజయయాత్రకు వెళుతున్నారా చెప్పాలి. చేసిన తప్పులకు ప్రజాకోర్టులో ప్రజలు ఇప్పటికే శిక్షించారు. కెటిఆర్ విచారణకు వస్తుంటే దాదాపు 200 మంది పోలీసులు అక్కడ మోహరించాల్సి వచ్చింది. అటు, ఈడీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగి తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫార్ములా ఈ రేస్‌లో వ్యవహారానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిదుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. ఇదే కేసులో ఇప్పటికే అప్పటి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. కాగా.. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించగా.. ఈ నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఇంత జరిగినా కెటిఆర్‌కు తాను చేసిన తప్పేంటో తెలియడం లేదని అనుకుంటే ఎలా. తప్పు చేయలేదని నటించినంత మాత్రాన తప్పులు ఒప్పులు కావు. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నారు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న కేసులు ఘనతను తుడిచేయలేవని అంటున్నారు. 'హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ అనేది మంత్రిగా తాను తీసుకున్న నిర్ణయాల్లో మంచిదని చెబుతున్నారు. ఆనాడు రేసర్లు అంతా హైదరాబాద్ వచ్చి నగరాన్ని కీర్తించారట. హైదరాబాద్ నగర బ్రాండ్ నాకు ముఖ్యం. పారదర్శకంగా రూ.46 కోట్లు బ్యాంక్ టు బ్యాంక్ విధానంలో చెల్లించిన తర్వాత అవినీతి ఎక్కడిది.. మనీ లాండరింగ్ ఎక్కడిది... ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు. ప్రతి పైసాకి లెక్క ఉంది. ఫార్ములా ఈ రేస్ రద్దు వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం జరిగింది అంటూ వితండవదం చేస్తున్నారు. ఎలాంటి అవినీతి జరగకున్నా కేసులు, కోర్టులంటూ రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారని చేస్తున్న వాదన ఆయన అమాయకత్వాన్ని చాటుతోంది. ఆయన ఇన్నాళ్లూ ఎలాంటి జ్ఞానం లేకుండా మంత్రిగా వెలగబెట్టారని అర్థం అవుతోంది. జగన్ కూడా ఎపిలో కూటమి విఫలం అయ్యిందని విమర్శలు మొదలు పెట్టారు. అప్పులు చేసి ఏం చేశారో చెబితే బాగుండేది. కానీ అలాకాకుండా అధికారం కోసం ఇప్పటి నుంచే తనవంతుగా ఎదురుదాడి యత్నాలకు శ్రీకారం చుట్టారు. రాజకీయ అవినీతిని విచారించేందుకు లోక్‌పాల్ లాంటి సంస్థలే శరణ్యం.

---

# పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తత

- జి7 సదస్సును వీడిన అమెరికా అధ్యక్షుడు
- హుటాహుటిన స్వదేశం యూఎస్‌కు ట్రంప్

**వాషింగ్టన్,జూన్17:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హడావుడిగా స్వదేశం బయలుదేరి వెళ్లారు. కెనడా వేదికగా జరుగుతున్న జీ7 వేదికను వీడి అమెరికాకు తిరుగు ప్రయాణం కావడంతో.. సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టెహ్రాన్ గగనతలాన్ని పూర్తిగా అధీనంలోకి తీసుకొన్నామని ఇజ్రాయెల్ ప్రకటించిన వేళ.. ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఆ నగరవాసులు నివాసాలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ట్రంప్ స్వయంగా హెచ్చరికలు జారీ చేయడం దీనికి ఆజ్యం పోసినట్లైంది. ట్రంప్ హడావుడిగా సిట్యుయేషన్ రూమ్‌ను సిద్ధం చేయించి.. వాషింగ్టన్‌కు తిరిగిరావడంతో.. అమెరికా కూడా ఇరాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేయడంలో ఇజ్రాయెల్‌తో చేతులు కలపనుందనే ప్రచారం జోరందుకుంది. ఇందుకోసం దాదాపు 20 అడుగుల పొడవుండే జీబీయూ-57 అనే భారీ బంకర్ బస్టర్ బాంబును వాడాల్సి ఉంటుంది. ఇది సుమారు 13,600 కిలోల బరువు ఉంటుంది. దీనిని కేవలం అమెరికాకు తురుపు ముక్క అయిన బి-2 స్పిరిట్ బాంబర్లు మాత్రమే ప్రయోగించగలవు. కొన్ని నెలల క్రితమే ఈ రకానికి చెందిన దాదాపు 5 యుద్ధ విమానాలను పశ్చిమాసియా సమీపంలోని డియాగో గార్సియా బేస్‌కు చేర్చింది. దీనికితోడు రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు, ఇతర యుద్ధ విమానాలు, ఆయుధాలను అమెరికా పశ్చిమాసియాకు తరలిస్తోంది. అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ నిమిట్జ్ కూడా ఇప్పటికే ఈ దిశగా బయల్దేరింది. ఓ పోర్టు విజిట్‌ను కూడా రద్దు చేసుకొని ఇది పశ్చిమాసియాకు ప్రయాణం కట్టడం గమనార్హం. దీంతోపాటు డెస్ట్రాయర్లు ఇతర సహాయక నౌకలు కూడా వస్తున్నాయి. బ్రిటన్ కూడా తన ÷టైర్‌జెట్లను మోహరిస్తోంది. అమెరికా కూడా



ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తుందన్న ప్రచారంపై ప్రముఖ వ్యాఖ్యాత టకర్ కార్ల్‌సన్ ట్రంప్‌ను విమర్శించారు. దీనికి అమెరికా అధ్యక్షుడు తనదైనశైలిలో స్పందిస్తూ 'ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు అన్న విషయాన్ని ఎవరైనా ఆ టకర్ కార్ల్‌సన్‌కు వివరించండి' అని వెటకారంగా చెప్పడం గమనార్హం. దీంతోపాటు సోషల్ మీడియా పోస్టులో కూడా ఇరాన్‌కు అణ్వాయుధం అందదు అని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో ఆ దేశ అణు కేంద్రాలపై అమెరికా దాడి జరపొచ్చనే ప్రచారానికి బలం చేకూరుతోంది. మరోవైపు, ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ ఖండించారు. 'నేను జీ7 సదస్సును ఎందుకు వీడుతున్నానో మేక్రాన్ తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను వాషింగ్టన్ ఎందుకు వెళ్తున్నానో ఆయనకు తెలియదు. కాల్పుల విరమణ ఒప్పందం గురించి కాదు.. అంతకంటే పెద్దదే జరగబోతోంది' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. ఇకపోతే ఇరాన్‌లోని అణుకేంద్రాలు పెద్దగా దెబ్బతినలేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అధిపతి రఫాలే గ్రూసీ వెల్లడించారు. శుక్రవారం చేసిన దాడులు మినహా మిగిలినవి పెద్దగా వీటిపై ప్రభావం చూపలేదనే అభిప్రాయం వ్యక్తంచేశారు. నతాంజ్‌లోని భూగర్భ అణుశుద్ధి కేంద్రంపై పెద్దగా వీటి ప్రభావం లేదని పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరా అంతరాయాలు వంటివి చోటుచేసుకొని మొత్తం 15,000 సెంట్రిఫ్యూజ్‌లు దెబ్బతిని ఉండొచ్చన్నారు. అంతేకానీ ఇవి ధ్వంసమై ఉంటాయని తాము అనుకోవటం లేదని వెల్లడించారు. నతాంజ్, ఫార్డో అణు కేంద్రాలు భూగర్భం లో లోతుగా నిర్మించారు. వీటిని పేల్చేయాలంటే అత్యంత భారీ శ్రేణికి చెందిన జీబీయూ-57 బంకర్ బస్టర్ బాంబులు అవసరం. అవి అమెరికా వద్ద మాత్రమే ఉన్నాయి. ఇరాన్‌లోని ఫార్డో అణుకేంద్రంలో యురేనియంను 60 శాతం శుద్ధి చేయగలరు. ఇది అణుబాంబులు తయారీ చేయడానికి అవసరమైన దానికి చాలా సమీపంలో ఉన్నట్లే లెక్క. 2023లో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఈ కేంద్రంలో 83.7శాతం శుద్ధి చేసిన యురేనియంను గుర్తించింది. అణుబాంబుకు అవసరమైన 90 శాతానికి ఇది చాలా దగ్గరగా ఉంది. ఫార్డో కేంద్రాన్ని ఓ పర్వతం లోపల సొరంగాలు చేసి నిర్మించారు. ఇక్కడ 3,000 సెంట్రిఫ్యూజులు ఉన్నట్లు అంచనా. దీనిని సాధారణ బాంబులు ధ్వంసం చేయలేవు. ఇరాన్ నుంచి అణుబాంబు తయారీని దూరం చేయాలంటే దీనిని ధ్వంసం చేయడం అమెరికా, ఇజ్రాయెల్‌కు చాలా ముఖ్యం.

# విమానయానం గాలిలో దీపం

ఈ ఏడాది కేదార్‌నాథ్ యాత్ర సీజన్‌లో వరసగా చోటు చేసుకొంటున్న హెలికాప్టర్ ప్రమాదాలు ప్రయాణికుల భద్రతపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. ఆదివారం కేదార్‌నాథ్‌నుంచి గౌరీకుండ్‌కు వస్తున్న హెలికాప్టర్ గుప్తకాశి వద్ద కూలిపోవడంతో పైలట్, రెండేళ్ల చిన్నారి సహా హెలికాప్టర్‌లోని మొత్తం ఏడుగురూ చనిపోయారు. చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైన నెలన్నర రోజుల్లోనే ఇది అయిదో హెలికాప్టర్ ప్రమాదం కావడం గమనార్హం. ఇంతకు ముందు కూడా గత మే 8న ఉత్తర కాశీలో గంగోత్రికి యాత్రికులను తీసుకు వెళ్తున్న హెలికాప్టర్ లోయలో పడిపోవడంతో ఆరుగురు ప్రయాణికులు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మరో మూడు హెలికాప్టర్ ప్రమాదాలు సంభవించినప్పటికీ అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు. అయితే నెలన్నర వ్యవధిలోనే ఇన్ని హెలికాప్టర్ ప్రమాదాలు ఎందుకు జరిగాయి దీనికి కారణాలేమిటి అన్న ప్రశ్నలు ప్రతిఒక్కరిలో తలెత్తుతున్నాయి.ఆదివారం జరిగిన ప్రమాదానికి వాతావరణం హటాత్తుగా ప్రతికూలంగా మారడమే కారణమని తెలుస్తోంది. పైలట్ దట్టమైన పొగమంచు మధ్యలోకి వెళ్లి ఉండవచ్చని, ఎదురుగా ఏముందో కూడా కనిపించని స్థితిలో హెలికాప్టర్ కొండను ఢీకొని కూలిపోయి ఉంటుందని నిపుణులు అంటున్నారు. అయితే ప్రమాదం జరిగిన తీరు గమనిస్తే నిర్వాహకుల నిర్లక్షం కూడా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఈ ప్రమాదం తెల్లవారు జామున 5.17 గంటల సమయంలో జరిగింది. వాస్తవానికి కేదార్‌నాథ్‌లో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఉదయం 6 గంటలతర్వాతినుంచి సాయంత్రం వరకు మాత్రమే హెలికాప్టర్ సేవలకు అనుమతి ఉంది. దీనికి భిన్నంగా ఆర్యన్ ఏవియేషన్ లిమిటెడ్‌కు చెందిన హెలికాప్టర్ తెల్లవారుజామునే బయలుదేరడాన్ని గమనిస్తే నిర్వాహకుల నిర్లక్షం ఎంత ఉందో అర్థం అవుతుంది.

---

# స్థానిక ఎన్నికలపై ఫీవర్

- పలకరింపులతో హల్‌చల్

**నిజామాబాద్,జూన్17:** బీసీ గణనకు సంబంధించి కమిషన్ల రిపోర్టులు ఆధారంగానే రిజర్వేషన్లు పెంచి లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. బహుశా జూలైలో స్థానిక ఎన్నికలు జరిగే ఛాన్స్ ఉందంటూ వార్తలు వస్తున్నాయి. 42శాతం బిసి రిజర్వేషన్లు ప్రకటించాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇవిప్రకటించి చిత్తుశుద్ధి చాటుకోవాలని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రిజర్వేషన్లు ప్రకటించకుండా స్థానిక ఎన్నికలకు వెళితే ఊరుకోమని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. ఇకపోతే ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని బిఆర్ఎస్ భావిస్తోంది. స్థానిక ఎన్నికల్లో ఫుట్‌బాల్ ఆడుతామని కెటిఆర్ ప్రకటించారు. తుది ఓటర్ల జాబితాను అధికారులు ఇటీవల ప్రకటించారు. తాజాగా జిల్లాలో 14,35,214 మంది ఓటర్లుండగా పురుషులకన్నా 80,875 మంది మహిళా ఓటర్లు ఎక్కువ ఉన్నట్టు లెక్క తేలింది. మహిళల తర్వాత యువ ఓటర్లే కీలకం కానున్నారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారు 26 వేల వరకు ఉన్నారు. మొత్తం ఓటర్లలో యువతీయువకులే దాదాపు సగం వరకు ఉన్నారు. కొత్త జాబితా ప్రకారం 18 నుంచి 39 ఏండ్ల మధ్య వయస్సున్న ఓటర్ల సంఖ్య 6, 96,014. దీంతో రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలు, యువతే కీలకం కానున్నారు. దీంతో యువతలో కూడా సర్పంచ్




పదవులపై ఆశ కనిపిస్తోంది. పంచాయితీలతో పాటు వాటి పరిధిలోని 5,022 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. బ్యాలెట్ బాక్స్ లతో పాటు పేపర్ బ్యాలెట్ రెడీ చేశారు. జిల్లాలో 31 మండలాలున్నాయి. పంచాయతీ ఎన్నికల తర్వాత ఈ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలన్నింటి లోనూ యువత, మహిళలే నిర్ణేతలు కానున్నారు. వారు ఎవరివైపు మొగ్గు చూపితే వాళ్లే అందలమెక్కే చాన్స్ఉందని అంటున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. జులైలో ఎంపీటీసీ, జడ్పీటీసీలు కూడా మాజీలయ్యారు.మున్సిపల్ కార్పొరేషన్లు, కౌన్సిళ్ల టర్మ్ పూర్తికానుంది. దీంతో రూరల్, అర్బన్ లోకల్ బాడీలకు వరుసగా ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగా 15 గ్రామ పంచాయ తీలు ఏర్పడడంతో జిల్లాలో పంచాయితీల సంఖ్య 545 పెరిగింది. ఈ క్రమంలో జిల్లాలో అప్పుడే స్థానిక హడావిడి మొదలయ్యింది. ముఖ్యంగా పంచాయితీ సర్పంచ్ పదవులకు పోటీ చేసే వారంతా ఇప్పటి నుంచే గ్రామాల్లో కరచాల నాలు మొదలు పెట్టారు. పలకరింపులు చేస్తు న్నారు. బాగున్నావా అని ఆత్మీయంగా చూస్తు న్నారు. పెళ్లిళ్లు, పేరంటాల సందర్భంగా గ్రామాల్లో ఇదే సందడి కనిపించింది.

## తెలంగాణలో ఘోర ప్రమాదం.. లారీని ఢీకొట్టిన బస్సు




**వికారాబాద్ జిల్లా:** రోడ్డు ప్రమాదాలపై పోలీసులు, రవాణా శాఖ అధికారులు ఎంతగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ ఏదోక ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. ఆయా ఘటనల్లో కుటుంబ సభ్యులు మరణిస్తుండటంతో బాధిత కుటుంబాలు తీవ్ర శోకంలో మునిగిపోతున్నాయి. తాజాగా వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలం రంగాపూర్ సమీపంలో ఇవాళ (మంగళవారం) తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదం ధాటికి బస్సులో ఉన్న వారిలో నలుగురు మృతిచెందగా.. 20మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లాషాబాద్ మండలం చందనవెల్లి గ్రామానికి చెందిన పలువురు పరిగిలో జరిగిన ఓ శుభకార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం వారు స్వగ్రామానికి ట్రావెల్స్ బస్సులో బయలుదేరారు. హైవేపై వెళ్తున్న సమయంలో ట్రావెల్ బస్సు డ్రైవర్ ముందున్న లారీని ఓవర్‌టెక్ చేయబోయాడు. ఈక్రమంలో లారీని బస్సు బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సు ప్రమాదానికి గురైంది. బస్సుల్లో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురు పరిగి ఆస్పత్రికి తరలించే సమయంలో ప్రాణాలు వదిలారు. ఈ ప్రమాదంలో 20మందికి పైగా తీవ్ర గాయాలవ్వగా.. వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 60 మంది ప్రయాణికులు ఉన్నారు. అతివేగంతోనే ఈ ప్రమాదం జరిగినట్లుగా పోలీసులు తెలిపారు. బస్సులో ఇరుక్కుపోయిన నలుగురి మృతదేహాలను అతి కష్టం మీద పోలీసులు బయటకు తీశారు. రోడ్డు ప్రమాదంతో హైవేపై కిలోమీటర్ల మేర వాహనాలు స్థంభించిపోయాయి. ట్రాఫిక్ జాం అవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## బాల్కనీల నుంచి దూకిన విద్యార్థులు



**అహ్మదాబాద్‌లో** గత గురువారం ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్ బయల్దేరిన డ్రీమ్‌లైనర్ రకానికి చెందిన విమానం టేకాఫ్ అయిన నిమిషాల వ్యవధిలోనే బీజే మెడికల్ కాలేజీ బిల్డింగ్‌పై కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదానికి సంబంధించి తాజాగా మరో వీడియో వెలుగులోకి వచ్చింది. విమానం కూలిన వెంటనే అక్కడ భారీ శబ్దం వచ్చింది. పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతాని నల్లటి పొగ కమ్ముకుంది. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమీపంలోని వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులు ఊపిరాడక.. బాల్కనీల నుంచి దుస్తుల సాయంతో కిందకు దిగుతున్న వీడియో వెలుగులోకి వచ్చింది. ఆ వీడియోలో వైద్య విద్యార్థులు దుస్తులను జాయింట్ చేసి కిటీకీలు, బాల్కనీల నుంచి కిందకు దిగేందుకు ప్రయత్నిస్తూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది

## పొలాల్లో చేతికి అందే ఎత్తులో కరెంట్ తీగలు పొంచి ఉన్న ప్రమాదం



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 17 :** సంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామంలోని రైతుల పొలాల్లో నుండి వెళ్లిన విద్యుత్ తీగలు ప్రమాదభరితంగా ఉన్నాయి. చేతికి అందే ఎత్తులో కరెంట్ తీగలు వేలాడుతున్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. విద్యుత్ స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉండడంతో వైర్లు చేతికి అంది ఎత్తులో వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. పొలంలో పని చేసేటప్పుడు ఏమరపాటుగా ఉంటే ఇక అంతే సంగతులు అంటున్నారు. గాలులు వీచినప్పుడు వైర్లు ఒకదానికి ఒకటి తగులుకుని షార్ట్ సర్క్యూట్ అవుతుండడంతో రైతులు భయాందోళన గురవుతున్నారు. పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని, అవసరమైన చోట కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని గత రెండు సంవత రాలుగా అధికారులు చుట్టూ తిరుగుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే వ్యవసాయం పొలంలో ఉన్న బర్రెకు విద్యుత్ తీగలు తగిలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసి సమస్యను పరిష్కరించాలని మల్లారెడ్డిగూడెం గ్రామ రైతులు కోరుతున్నారు.

## రైతు నేస్తం కార్యక్రమానికి స్పందన కరువు.. హాజరుకాని అన్నదాతలు




**రాయపోల్, జూన్17:** రైతుల కోసం ప్రభుత్వం, సంస్థలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమం సోమవారం నిరాశ కలిగించింది. అధికారులు, వ్యవసాయ శాఖ విభాగం ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరైనప్పటికీ అసలు లక్ష్యం గా ఉన్న రైతులు మాత్రం గైరాజరయ్యారు. రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించింది. రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం, సాంకేతిక పరిజ్ఞానం అందించడం, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. కానీ రాయపోల్ రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమానికి రైతులు మాత్రం హాజరుకాలేదు. ఈ కార్యక్రమంలో చాలావరకు కుర్చీలు ఖాళీగానే కనిపించాయి. దీంతో రైతులు వస్తారేమోనని అధికారులు చాలాసేపటి వరకు ఎదురుచూశారు. అయినప్పటికీ ఎవరూ రాకపోవడంతో తూతూ మంత్రంగానే కార్యక్రమాన్ని ముగించారు.

## మత్తు పదార్థాలకు యువత దూరం ఉండాలి



**కోటగిరి :** మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కోటగిరి ఎస్సై సునీల్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో మత్తు పదార్థాల నిర్మూలన పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అలవాటు పడిన యువత తన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ అడిగితే చెప్పకూడదని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇజ్రాయెల్ దాడులు.. ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ సన్నిహితుడు మృతి



**ఇరాన్** పశ్చిమాసియా మళ్లీ భగ్గుమంది. ఇజ్రాయెల్ , హమాస్ యుద్ధంతో ఇప్పటికే ఈ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండగా.. తాజాగా ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం మొదలైంది. గతవారం ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరిట దాడులు ప్రారంభించినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. వరుసగా ఐదో రోజు కూడా ప్రతిదాడులతో ఇరు దేశాలూ విరుచుకుపడుతున్నాయి. ఇక ఈ దాడుల్లో ఇరాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగులుతోంది. ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో ఇప్పటికే పలువురు కీలక నేతలను ఇరాన్ కోల్పోయిన విషయం తెలిసిందే. తాజాగా మరో ఇరాన్ అత్యున్నత సైనిక కమాండర్, ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అత్యంత సన్నిహితుడు అలీ షాద్మానీ హతమయ్యారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ సైన్యం తాజాగా ప్రకటించింది. సోమవారం రాత్రి మంగళవారం తెల్లవారుజామున మధ్య టెహ్రాన్ నడిబొడ్డున ఉన్న కమాండ్ సెంటర్‌పై తాము జరిపిన దాడుల్లో అలీ షాద్మానీ ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. షాద్మానీ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్, ఇరాన్ సాయుధ దళాలు.. ఈ రెండింటికీ నాయకత్వం వహిస్తున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం ఓ ప్రకటనలో తెలిపింది. ఇరాన్‌పై శుక్రవారం ఉదయం ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో అణు కర్మాగారాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెహ్రాన్‌పై బాంబుల వర్షం కురిపించింది. ఇరాక్‌తో 1980లో జరిగిన భీకర యుద్ధం తరువాత తిరిగి ఆ స్థాయిలో దాడులను ఎదుర్కోవడం ఇరాన్‌కు ఇదే మొదటిసారి. ఈ దాడుల్లో ఇరాన్ సాయుధ దళాల ప్రధాన అధికారి జనరల్ మొహమ్మద్ బాఘేరి, రెవెల్యూషనరీ గార్డ్స్ జనరల్ హొస్సేన్ సలామీ, ఖండాంతర క్షిపణి కార్యక్రమం అధికారి జనరల్ అమీర్ అలీ హాజీజాదే, పలువురు శాస్త్రవేత్తలు, ఇరాన్ సాయుధ దళాల జనరల్ స్టాఫ్ డిప్యూటీ హెడ్ ఆఫ్ ఇంటెలిజెన్స్ జనరల్ ఘోలంరేజా మెహ్రాబీ, డిప్యూటీ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ జనరల్ మెహదీ రబ్బానీ మరణించిన విషయం తెలిసిందే. బంకర్‌లో దాక్కొన్న ఖమేనీఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ, ఆయన కుటుంబం టెహ్రాన్ ఈశాన్య ప్రాంతంలోని ఒక బంకర్‌లో దాక్కొన్నారని తెలిసింది. యురేనియాన్ని శుద్ధి చేసుకొనే కార్యక్రమాన్ని పూర్తిగా వదిలేసేందుకు ఖమేనీకి ఇజ్రాయెల్ చివరి అవకాశమిచ్చిందని.. అందువల్లే దాడులు జరిగిన మొదటి రోజైన శుక్రవారం రాత్రి ఆయనను హత్య చేయకుండా వదిలేసిందని ది టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ పేర్కొంది.

## పాపం ర్యాపిడో డ్రైవర్.. అడ్డంగా బుక్కయ్యాడు



**బెంగళూరు** నాణేనికి రెండు వైపులు ఉన్నట్లే.. ప్రతీ సంఘటనకు రెండు వర్షన్లు ఉంటాయి. నూటికి తొంబై శాతం మంది మనుషులు.. ఓ వర్షన్‌ను మాత్రమే చూసి అవతలి వ్యక్తిని జడ్జ్ చేస్తూ ఉంటారు. బెంగళూరుకు చెందిన ఓ ర్యాపిడో బైక్ డ్రైవర్ విషయంలోనూ అదే జరిగింది. సోమవారం మధ్యాహ్నం ఆ ర్యాపిడో డ్రైవర్‌కు సంబంధించిన ఓ వీడియో తెగ వైరల్ అయింది. ఆ వీడియోలో ఆ డ్రైవర్ ఓ యువతిని లాగి పెట్టి కొట్టాడు. దీంతో ఆ యువతి దూరంగా పోయి పడింది. ఈ వీడియో చూసిన అందరూ ఆ ర్యాపిడో బైక్ డ్రైవర్‌పై ఫైర్ అయ్యారు. ఆ యువతిపై సానుభూతి చూపించారు. సాయంత్రానికంతా కథ మొత్తం మారిపోయింది. సంఘటనకు సంబంధించిన మరో వీడియో వెలుగులోకి వచ్చింది. ఆ వీడియో ద్వారా.. ర్యాపిడో బైక్ డ్రైవర్ యువతిపై చెయ్యి చేసుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో క్లియర్‌గా ఉంది. ఆ వీడియో ప్రకారం.. ఆ యువతి అతడిపై దాడికి దిగింది. మూడు, నాలుగు సార్లు చెయ్యి చేసుకుంది. తిడుతూ రెచ్చిపోయింది. టిఫిన్ బాక్సుతో కూడా కొట్టింది. ఈ నేపథ్యంలోనే ఆ యువకుడు ఆమెపై చెయ్యి చేసుకున్నాడు. ఇంతకీ ఏం జరిగిందంటే. .బెంగళూరుకు చెందిన ఓ యువతి రాపిడో బుక్ చేసుకుంది. ఓ 15 నిమిషాల తర్వాత ర్యాపిడో బైకు ఆమె ఉండే చోటుకు వచ్చింది. యువతి ఓటీపీ చెప్పి బైకు ఎక్కి కూర్చోగానే అక్కడినుంచి కదిలింది. యువతి వెళ్లాల్సిన గమ్యస్థానం వెట్కపు వెళుతూ ఉంది. కొన్ని కిలోమీటర్లు వెళ్లిన తర్వాత యువతి బైకు ఆపమంది. డ్రైవర్ బైకు ఆపాడు. 'నువ్వు చాలా ర్యాష్‌గా బైకు డ్రైవ్ చేస్తూ.. అసలు సిగ్నల్స్ కూడా పట్టించుకోకుండా వెళుతున్నావ్..' అంటూ గొడవపెట్టుకుంది. చిన్న గొడవ కాస్తా కొద్దిసేపటి తర్వాత దాడి చేసుకునే వరకు వెళ్లింది.

## ఉప ముఖ్యమంత్రి సోదరుడికి ఈడీ సమను



మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కాంగ్రెస్ నేత, కర్నాటక ఉప ముఖ్యమంత్రి సోదరుడు శివకుమార్ సోదరుడు డీకే సురేశ్‌కు సమన్లు జారీ చేసినట్లు అధికార వర్గాలు మంగళవారం తెలిపాయి. మాజీ ఎంపీ సురేశ్‌ను జూన్ 19న విచారణకు హాజరు కావాలని.. మనీలాండరింగ్ నిరోధక చట్టం (%ళామీూూ%) కింద వాంగ్మూలం నమోదు చేయాలని కోరినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఏప్రిల్‌లో ఐశ్వర్య గౌడ అనే మహిళను ఈడీ అరెస్టు చేసింది. అనేక మంది హై ప్రొఫైల్ రాజకీయ నాయకులతో ఆమెకు సాన్నిహిత్యం ఉందని తేలింది. ఆ మహిళ అనేక మంది హై ప్రొఫైల్ రాజకీయ నాయకులతో సన్నిహితంగా ఉందని చెప్పుకుందని ఈడీ ఓ ప్రకటనలో పేర్కొంది. బంగారం, నగదు, బ్యాంకు డిపాజిట్లపై అధిక మొత్తంలో రాబడిని ఎరవేసి మోసం చేసినట్లు ఆరోపణలున్నాయి. డీకే సురేశ్ పేరును ఉపయోగించుకుందని.. అతని సోదరిని అని చెప్పుకున్నట్లు ఆమెపై ఆరోపణలు వచ్చాయి. మాజీ ఎంపీ సైతం బెంగళూరు పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. పోలీసులకు కూడా తన పేరు దుర్వినియోగం చేస్తున్నారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా కులకర్ణి వాంగ్మూలాన్ని సైతం ఈడీ నమోదు చేసింది. ఐశ్వర్య గౌడ, ఆమె భర్త హరీశ్ కేఎన్‌తో పాటు పలువురిపై వివిధ పోలీస్‌స్టేషన్లలో నమోదైన ఈడీ మనీలాండరింగ్ కేసు దర్యాప్తు చేస్తున్నది.

## ఇండియా కూటమి చెక్కుచెదరదు.. పోయేవాళ్లు పోవచ్చు : అఖిలేష్ యాదవ్



**ఉత్తరప్రదేశ్** ప్రతిపక్ష ఇండియా కూటమి పని అయిపోయిందని, ఆ కూటమిలోని పార్టీల మధ్య సఖ్యత లేదని జరుగుతున్న ప్రచారంపై ఉత్తరప్రదేశ్‌మాజీ ముఖ్యమంత్రి సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ స్పందించారు. ఇండియా కూటమి చెక్కుచెదరదని, బలంగా ఉన్నదని ఆయన వ్యాఖ్యానించారు. 'ఇండియా కూటమి బలంగా ఉంది. అది చెక్కుచెదరదు. ఎవరైనా కూటమి నుంచి వెళ్లిపోవాలనుకుంటే స్వేచ్ఛగా వెళ్లిపోవచ్చు. ఎవరూ ఆపరు. అంతేగానీ కూటమిలో ఉంటూ కూటమిని పలుచన చేసే వ్యాఖ్యలు చేయొద్దు' అని అఖిలేష్ మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లో 2027లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి సత్తాచాటుతుందని అన్నారు. మంగళవారం మధ్యాహ్నం లక్నోలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిలేష్ యాదవ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ తీరుపై ఆయన విమర్శలు గుప్పించారు. మహాకుంభమేళా మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లించనున్నట్లు ప్రభుత్వం చెబుతోందని, అందుకు సంబంధించిన పేర్లను ఎందుకు వెల్లడించడంలేదని ప్రశ్నించారు.

## బాలికల విద్య దేశానికి వెలుగు: కొడంగల్ ఎంఈవో



**కొడంగల్, జూన్ 17:** బాలికల విద్య దేశానికి ఎంతో వెలుగును అందిస్తుందని కొడంగల్ మండల విద్యాధికారి రాంరెడ్డి తెలిపారు. మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలిక విద్యపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎంఈవో రాంరెడ్డి మాట్లాడుతూ.. బాలికలు చదువుకోవడం వల్ల ఇంటితో పాటు దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగే ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు, నాణ్యమైన విద్యతోపాటు సామాజిక విలువలతో కూడిన విద్యాబోధన కొనసాగుతుందని ఎంఈవో తెలిపారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ చిన్నారులను చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లోని పైపై మెరుగులను చూసి మోసపోవద్దని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో అన్నింట శిక్షణ పొందిన ఉపాధ్యాయులు నియమించడం వల్ల ఉత్తమ విద్య బోధన కొనసాగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, స్కూల్ యూనిఫామ్ వంటి ఎన్నో సౌకర్యాలు అందుబాటులో ఉండి విశాలమైన తరగతి గదులతో పాటు క్రీడా మైదానం ఉంటుందని సూచించారు. హంగులు ఆర్భాటాల ప్రకటనలు చూసి మోసపోవద్దన్నారు. సామాజిక విలువలతో కూడిన విద్యను అభ్యసించే విధంగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఇందులో భాగంగా 6 నుంచి 8వ తరగతి వరకు జిల్లా పరిశోధన పాఠశాలలో మొత్తం 22 మంది విద్యార్థినులు చేరడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని విస్తృత ప్రచారంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో అందుకునే సౌకర్యాలు విద్యార్థులకు అవగాహన కల్పించి పాఠశాలలో చేర్చి విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు.

## విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి : పేరబోయిన మహేందర్




**యాదగిరిగుట్ట, జూన్ 17 :** విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని, యాదగిరిగుట్ట మండలంలోని ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజలను తగ్గించడంతో పాటు గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమైక్య జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో మండల విద్యాధికారి శరత్ యామినిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ విద్యాసంస్థలు, నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు రూ.20 వేల ఫీజులు వసూళ్లు చేయడం దారుణమన్నారు. విద్యా సంస్థల్లో పాఠ్య పుస్తకాలు విక్రయించకూడదని నిబంధన ఉన్నా, పట్టించుకోకుండా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, ఐడీ కార్డులు ఇతర సామగ్రిని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారుపట్టణంలో మండల విద్యాధికారి శరత్ యామినిని కలిసి వినతి . ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైక్య మండల కార్యదర్శి కంబాల వెంకటేశ్, నాయకులు అనంతుల నరసింహ, పాకలపాటి రాజు, రావుల శ్రీను, సంగి అరవింద్, కంబాల రాజు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

బుధవారం, జూన్ 18 2025

www.prajaveekshanam.in


## మహిళకు షాకిచ్చిన స్నేహితురాలు..
## బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి పర్సు చోరీ




**హైదరాబాద్, జూన్ 17** ఉద్యోగం చేసే ఇద్దరు మహిళలు ఒకే ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. గదిలో బీరువా లేకపోవడంతో ఓ మహిళ తన నగలను పర్సులో పెట్టి పనిమీద వెళ్లిపోయింది. సాయంత్రం ఇంటికి తిరిగొచ్చేసరికి నగలు పర్సు మాయం కావడంతో ఆమె షాకైపోయింది. తనతో పాటు ఉంటున్న మహిళ, ఆమె బాయ్‌ఫ్రెండ్ కారణమని భావించి చివరకు పోలీసులను ఆశ్రయించింది. నగరంలోని వెంగళరావు నగర్‌లో ఈ ఘటన చోటుచేసుకంది. పూర్తి వివరాల్లోకి వెళితే..శైలజ అనే మహిళ బంజారాహిల్స్‌లోని ఓ హెూటల్‌లో పనిచేస్తుంటుంది. ఎల్లారెడ్డిగూడ లోని అద్దె గదిలో ఉంటోంది. శైలజ తోపాటు అదే గదిలో కలిసి ఉంటున్న సౌభాగ్య అనే మరో మహిళ కూడా ఉంటోంది. అద్దె గదిలో బీరువా లేకపోవడంతో శైలజ తన మంగళసూత్రం, చెవి కమ్మలు, గాజులు, చంద్రహారం, నల్లపూసల దండ, కొంత డబ్బును పర్సులో ఉంచి ఉద్యోగానికి ఇటీవల వెళ్ళింది. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో సౌభాగ్య తన బాయ్‌ఫ్రెండ్‌ను ఇంటికి పిలిపించుంది. ఆ తరువాత సాయంత్రానికి ఇంటికి వచ్చిన శైలజ తన పర్సు కనిపించకపోవడంతో షాకైపోయింది. సౌభాగ్య, ఆమె బాయ్ ఫ్రెండ్‌లే ఈ చోరీకి పాల్పడి ఉంటారని భావించిన శైలజ చివరకు పోలీసులకు ఫిర్యాదు చేసింది. మహిళ ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.


## నావి అబద్ధాలైతే.. వేదికలపై మాట్లాడను

### దావణగెరెలో సీఎం సిద్దరామయ్య సవాల్



**బెంగళూరు:** అభివృద్ధి విషయంలో కేంద్రం మాకు ద్రోహం చేసిందనే విషయంలో నేను అబద్ధాలు చెప్పినట్టు నిరూపిస్తే ఇకపై వేదికలపై ప్రసంగాలు చేసేది లేదని సీఎం సిద్దరామయ్యసవాల్ విసిరారు. దావణగెరె జిల్లాలో సోమవారం రూ.1350 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వివిధ పథకాల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అభివృద్ధి, సంక్షేమంలో కులమతాలు, పార్టీలు చూడమన్నారు. అన్ని పార్టీలవారు మా గ్యారెంటీల లబ్ధిదారులన్నారు. 15వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా రూ.11,500 కోట్లు రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, భద్ర ఎగువ ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన 5వేల కోట్లు ఇవ్వలేదని, ఇదే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన ద్రోహమన్నారుప్రతిపక్షనేత అశోక్, బీజేపీ అధ్యక్షుడు విజయేంద్ర బహిరంగచర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. 56 అంగుళాల ఛాతీ కల్గిన ప్రధాని మోదీ విఫలమయ్యారన్నారు. ఛాతీ ఎన్ని అంగుళాలు ఉంటే మాత్రం పేదలు, మధ్య తరగతి ప్రజలపట్ల అభిమానం, మానవత్వం ఉండాలన్నారు. రాష్ట్రఖజానాలో నిధులు లేవనే బీజేపీకి అభివృద్ధి కనిపించడం లేదన్నారు. ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నామన్నారు. గ్యారెంటీలు అమలు కావని ఎన్నోసార్లు చెప్పారన్నారు. దేశంలో ఎవరికంటికైనా మంచి రోజులు కనిపించాయా..? అంటూ ఎద్దేవా చేశారు. బీజేపీ అబద్ధాలకు రాష్ట్ర ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. ఉప ఎన్నికల్లో శిగ్గావి, చన్నపట్టణలో మాజీ సీఎంల కుమారులే ఓడారని, సండూరులో మేమే గెలిచామన్నారు. శ్యామనూరు కోరితే వచ్చే ఎన్నికల్లోనూ టిక్కెట్ శ్యామనూరు శివశంకరప్ప 95వ జన్మదినం జరుపుకోవడం సంతోషంగా ఉందని, ఆయన కోరితే వచ్చే ఎన్నికల్లోనూ టిక్కెట్ ఇస్తామని సీఎం ప్రకటించారు. శ్యామనూరు శివశంకరప్ప బర్త్‌డే కేక్ కట్ చేశారు. ఇదే సందర్భంగా కులాంతర వివాహాలను జరిపించారు. డీసీఎం డీకే శివశకుమార్, హెూం మంత్రి పరమేశ్వర్, శ్యామనూరు కుమారుడు, ఉద్యానవన శాఖ మంత్రి మల్లికార్జున, కోడలు ప్రభా మల్లికార్జునతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ క్రీడా పాఠశాలలో
## ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



**కొడంగల్, జూన్ 17:** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ క్రీడా పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కొడంగల్ ఎంఈవో రాంరెడ్డి తెలిపారు. నాలుగో తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తామని చెప్పారు. 8 నుంచి 9 సంవత్సరాల వయసు విద్యార్థిన విద్యార్థులు ఈ పోటీలకు అర్హులని చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10.30 గంటలకు మండల స్థాయి స్పోర్ట్స్ సెలక్షన్స్ జరుగుతాయని ఎంఈవో రాంరెడ్డి తెలిపారు. ఈ క్రీడా ఎంపికలకు నాలుగో తరగతి విద్యార్థులు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు కూడా పాల్గొనే విధంగా ఆయా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు, ప్రైవేటు పాఠశాల పీఈటీలు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థులు స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలోని పీడీ సుధాకర్‌ను ఫోన్ నెంబర్‌లో 9502494613 లేదా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పీడీ అజీజ్ ఫోన్ నెం 8978758124 ను సూచించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. జూబ్లీహిల్స్ పీఎస్‌కు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్




**హైదరాబాద్, జూన్ 17:** ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో బాధితుల నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసే ప్రక్రియను సిట్ మొదలుపెట్టింది. ఇప్పటికే కొంతమంది బాధితుల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన సిట్.. తాజాగా ఈ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని నిర్ణయించి.. ఆయనకు సమాచారం అందించారు. ఇందులో భాగంగా ఈరోజు (మంగళవారం) జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు మహేష్ కుమార్ చేరుకున్నారు. దీంతో జూబ్లీహిల్స్ పీఎస్ ముందు కాంగ్రెస్ కార్యకర్తల హడావిడి నెలకొంది. సిట్ కార్యాలయానికి పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు చేరుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్యకర్తలను పోలీసులు అడ్డుకుని బయటకు పంపించి వేశారు. ఈ క్రమంలో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. కాగా.. ప్రస్తుతం టీపీసీసీ చీఫ్‌గా వ్యవహరిస్తున్న మహేష్ కుమార్.. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఆ సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ప్రణీత్ రావును అరెస్ట్ చేసి ఆయనకు సంబంధించి ఫోన్లను రికవరీ చేసిన సమయంలో అందులోని డేటాను విశ్లేషించగా.. మహేష్ కుమార్ గౌడ్‌కు చెందిన అంశాలు బయటపడ్డాయి. దీంతో ఆయన ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో మహేష్ కుమార్‌ను బాధితుడిగా భావించి ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగానే టీపీసీసీ చీఫ్ తన వాంగ్మూలాన్ని ఇవ్వనున్నారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈరోజు కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నాయి. మహేష్ కుమార్ గౌడ్ స్టేట్‌మెంట్ ఇచ్చిన వెళ్లిన తర్వాత ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణకు వచ్చే అవకాశం ఉంది. ప్రభాకర్ రావును నాలుగో సారి సిట్ అధికారులు విచారించబోతున్నారు. అలాగే ప్రభాకర్‌రావుతో పాటు నలుగురు సహ నిందితులను సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, తిరుపతన్న, భుజంగరావు ఈరోజు సిట్ విచారణకు హాజరుకానున్నారు. ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా నిందితులను అధికారులు ప్రశ్నించనున్నారు. అయితే ఇప్పటి వరకు జరిగిన విచారణలో సిట్ అధికారులకు ప్రభాకర్ రావు సహకరించని పరిస్థితి. సిట్ అధికారులు అడుగుతున్న ప్రశ్నలకు ధాట వేసే ధోరణిలో ప్రభాకర్ రావు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. తిరిగి సిట్ అధికారులనే ఎదురు ప్రశ్నలు వేస్తుండటంతో ప్రభాకర్ రావు నుంచి సమాచారం సేకరించడం కష్టతరంగా మారింది. ఈ క్రమంలో ఐదుగురు నిందితులను ఒకేసారి విచారిస్తే ఫోన్ ట్యాపింగ్ కేసులో పురోగతి ఉండే అవకాశం ఉందని సిట్ అధికారులు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగానే ప్రభాకర్ రావుతో పాటు మిగిలిన నలుగురు నిందితులను సిట్ అధికారులు విచారించనున్నారు.

## తెలంగాణలో అమానుష ఘటన.. బాబోయ్ మరీ ఇంత దారుణమా




**వికారాబాద్ జిల్లా:** పరిగి మండలం రాపోలు గ్రామంలో దారుణ హత్య జరిగింది. నిన్న(సోమవారం) అర్ధరాత్రి తల్లి, కొడుకులపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో గండు నర్సమ్మ(60) అనే మహిళ అక్కడికక్కడే మృతిచెందగా.. కొడుకు రాజేందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ప్రస్తుతం రాజేందర్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. అతడు పూర్తిగా కోలుకోవాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పరిగి మండలానికి చెందిన రాపోలు గ్రామంలో గుండు నర్సమ్మ కుటుంబం నివసిస్తోంది. అయితే సోమవారం అర్ధరాత్రి తల్లి నర్సమ్మ, కొడుకు రాజేందర్ నిద్రపోతున్న సమయంలో వారి ఇంట్లోకి కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి వారిపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో నర్సమ్మ తలకు బలమైన గాయాలు అవడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందగా.. ఆమె కొడుకు రాజేందర్‌కి తీవ్ర గాయాలయ్యాయి. వారిపై రాళ్లు, కట్టెలతో దుండగులు అమానుషంగా దాడి చేశారు. ఈ హత్య ఘటన రాపోలు గ్రామాన్ని తీవ్ర విషాదంలో ముంచింది. రాజేందర్‌కు ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఇతర వైద్య కేంద్రానికి రిఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ హత్య కేసుకు సంబంధించి ముగ్గురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే వీరిపై పూర్తి వివరాలు ఇంకా వెల్లడించలేదు. నర్సమ్మ కుటుంబంతో వీరికి ఏమైనా వ్యక్తిగతంగా తగాదాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. పూర్తి స్థాయి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని పోలీసు వర్గాలు తెలిపాయి. పూర్తి ఆధారాలతో విచారణ జరిపి నిజమైన దోషులను పట్టుకుని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని వికారాబాద్ పోలీసు అధికారి తెలిపారు.

## క్షణక్షణం భయం భయంగా.. సారూ విద్యుత్ లూప్‌లైన్ సరి చేస్తారా.. ? చెయ్యరా.. ?



**మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జూన్ 17 : అక్బర్‌పేట-భూంపల్లి మండలం** జంగపల్లి గ్రామ శివారులో ట్రాన్స్ ఫార్మర్ నుంచి సాకలి లక్ష్మీ నర్సయ్య, కర్ల సత్తయ్య, సాకలి ప్రసాద్, గాడి పోచయ్య అనే రైతుల వ్యవసాయ పొలాలకు విద్యుత్ సరఫరా అవుతుంది. వ్యవసాయ పొలాలకు సరఫరా చేసే విద్యుత్ లూప్‌లైన్ వైర్లు చేతికి అందే విధంగా కిందికి ఉండడంతో అక్కడి రైతులు వరి నాట్లకు దుక్కులు దున్నే సమయం నుంచి నాటు వేసే వరకు భయం భయంతో వరి కోసే సమయంలో కూడా నానా తంటాలు పడి వరి పంటలను కోసుకుంట న్నామని తమ బాధలను వెళ్ల బోస్తున్నారు .విద్యుత్ అధికారులకు లూప్‌లైన్ వైర్లతో మా రైతులకు ప్రాణాపాయం ఉందని పలు మార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి వ్యవసాయ పొలాల్లో ఉన్న విద్యుత్ లూప్‌లైన్‌ను సరి చేయాలని కోరుతున్నారు. లేదంటే సబ్ స్టేషన్ ముందు ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరించారు

## కాళేశ్వరం కమిషన్ విచారణలో కీలక పరిణామం



**హైదరాబాద్, జూన్ 17:** కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ విచారణలో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాళేశ్వరంపై కేబినెట్ తీర్మానాలపై కమిషన్ ఆరా తీస్తోంది. ఈ మేరకు పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి లేఖరాసింది. కాళేశ్వరంపై మంత్రివర్గ తీర్మానాలను ఇవ్వాలని కోరింది. కేబినెట్ తీర్మానాల మేరకే నిర్ణయాలు జరిగాయని కమిషన్ విచారణలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, నాటి మంత్రి, ప్రస్తుత ఎంపీ ఈటెల రాజేందర్ చెప్పారు. ఈ నేపథ్యంలో కేబినెట్ తీర్మానాల వివరాలు ఇవ్వాలని కమిషన్ కోరింది. అయితే కాళేశ్వరంకు కేబినెట్ ఆమోదం లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం గత ప్రభుత్వ కేబినెట్ తీర్మానాల రికార్డులను ప్రభుత్వం కమిషన్‌కు పంపించనుంది. కాగా కాళేశ్వరం ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్, ఈటలను కమిషన్ విచారించిన విషయం తెలిసిందే. కేబినెట్ ఆమోదంతో అన్ని నిర్ణయాలు తీసుకున్నామని కేసీఆర్, హరీష్‌రావు, ఈటల చెప్పడంతో కమిషన్ ఇప్పుడు కీలక నిర్ణయం తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి సంబంధించి ఆనాటి మంత్రివర్గ తీర్మానాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ నెల 13న నీటిపారుదలశాఖకు కూడా లేఖ రాసింది. కాళేశ్వరం కమిషన్ రాసిన లేఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. నిన్న (సోమవారం) మంత్రుల సమావేశంలో చర్చించారు. అంతేకాదు కమిషన్‌కు వివరాలు ఇవ్వాలని అధికారులను కూడా ఆదేశించారు.

## పాఠాలు ఓకే.. ఆటలు ఎట్లా..?..
## రెండేండ్లుగా పీడీ డిప్యూటేషన్



**ఎల్లారెడ్డిపేట, జూన్ 17:**
పేద, మద్యతరగతి వర్గాలకు కార్పొరేట్ స్థాయి విద్యనందించే లక్ష్యంతో మండల కేంద్రంలో నాటి ఐటీ పురపాలక శాఖ మంత్రి, ప్రస్తుత ఎంఎల్ఏ కేటీఆర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను సకల వసతులతో నిర్మింపజేశారు. ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి ఉమ్మడి మండలాని చెందిన ఎందరికో విద్యనందించిన నిజాంకాలం నాటి పెద్దబడి కూల్చి వేత సందర్భంగా కేటీఆర్ ఓ అద్భుతమైన పాఠశాలను ఏర్పాటు చేస్తామని ఆనాటి నాయకులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అదే అర్కిటెక్చర్ తీరున మళ్లీ నిజాం కాలంనాటి పెద్దబడి కొత్త సొబగులద్దుకుని సీఎస్ఆర్ నిధులతో రూ.7.5కోట్లతో చేపట్టిన నూతన ఉన్నత పాఠశాల భవన నిర్మాణాన్ని గీవ్స్?? ఫౌండేషన్ కోఆర్డినేటర్ కొండూరి సాకేత్ పర్యవేక్షణలో సకల హంగులతో నూతన బడి నిర్మాణం పూర్తయింది. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా 48 కంప్యూటర్లతో విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించేలా నిర్మించారు. 400 మంది ఒకేసారి బోజనం చేసేలా డైనింగ్ హాల్ కూడా ఏర్పాటు చేశారు. పెద్దబడిలో పాఠాలు చెప్పేందుకు ఓకే కానీ ఆటల కోసం పీడీ రాందాస్ రెండేండ్ల కింద డిస్ట్రిక్ యూత్ అండ్ స్పోర్ట్? ఆఫీసర్‌గా డిప్యూటేషన్‌పై బదిలీ అయ్యారు. దీంతో మోడల్ పాఠశాలలో విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచేందుకు, ఆటలపై శిక్షణ ఇచ్చేందుకు పీడీ లేక విద్యార్థుల శారీరక ఎదుగుదలకు ఆటంకం ఏర్పడుతున్నది పాఠశాలలో చదువు ఓకే మరి ఆటల సంగతేంటని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరు ఏడు తరగతుల విద్యార్థులకు ప్రతీ రోజు ఆటల కోసం ప్రత్యేక పీరియడ్ రెండు రోజులు ఆటల కోసం ప్రత్యేక పీరియడ్స్?? ఉండగా సదరు పీరియడ్స్??లో ఆటలు ఆడించే ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు క్రమశిక్షణారాహిత్యంగా ప్రవర్తిస్తున్నట్లు కొందరు ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రత్యేక ఉపాధ్యాయుడిని నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కేసీఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతు బంధు ఇస్తే
## రేవంత్ ఓట్లకు ఓట్లకు మధ్య ఇస్తున్నారు: పెద్ది సుదర్శన్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 17:** స్థానిక సంస్థల ఎన్నికలు తప్పనిసరి అయిన పరిస్థితుల్లో ఓట్ల కోసం రైతు భరోసా పేరిట నాటకానికి తెరతీశారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి బజారు రౌడీ కన్నా హీనంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రైతు భరోసా స్థానిక సంస్థల స్టంట్ మాత్రమేనని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఎలా వచ్చేదో.. ఇప్పుడు ఎలా వస్తుందో.. రైతులు ఆలోచించుకోవాలని సూచించారు. ప్రజలను అన్ని రకాలుగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతుందని పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే కాంగ్రెస్ నేతలను అడుగడుగునా నిలదీయాలని కోరారు. ఎకరాకు రూ.25 వేల బకాయిలు ఇచ్చే వరకు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ నేతలను రానివ్వద్దని సూచించారు. కేసీఆర్ నాట్లకు, నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చే వారని.. రేవంత్ రెడ్డి ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా ఇస్తున్నారని విమర్శించారు. సర్పంచుల పాత బిల్లులకు తమకు సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి విడ్డూరంగా మాట్లాడారని అన్నారు. అలా అయితే కేసీఆర్ ప్రాణాన్ని పణంగా పెట్టి తీసుకొచ్చిన తెలంగాణతో, ఆయన కట్టిన సచివాలయంతో రేవంత్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తెలంగాణ పాలకుడు కాదని అన్నారు. రేవంత్ రెడ్డి ఓట్లకు ధాన్యం కొనుగోళ్ల విషయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పేది శుద్ధ తప్పు అని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. పంటల కొనుగోళ్లు విషయంలో రైతులు ఈసారి పడిన ఇబ్బందులు ఎప్పుడూ లేదని తెలిపారు. పంటల కొనుగోళ్ల పేరిట కాంగ్రెస్ కార్యకర్తలు రైతుల నుంచి దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ పేరిట రూ.1500 కోట్ల దోపిడీకి కాంగ్రెస్ పాల్పడిందని ఆరోపించారు. అణువణువునా కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తోందని విమర్శించారు. ఈ పంట కాలంలో రైతులకు ఒక్క క్వింటాలుకు కూడా బోనస్ ఇవ్వకుండా బోగస్ చేశారని అన్నారు. ధ్యానం టెండర్ల కుంభకోణంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కడుపు నిండా తినడంతో పాటు ఢిల్లీకి కూడా పంపారని అన్నారు. హైకోర్టులో పిల్ దాఖలు చేస్తే%ొ% ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకుండా తప్పించుకుంటోందని మండిపడ్డారు. తప్పు చేయకపోతే ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకుండా 16 వాయిదాలు ఎందుకు తీసుకొందని ప్రశ్నించారు. తప్పించుకుంటోందనిరైతుల ఉసురు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తగలక తప్పదని అన్నారు.

## కాచిగూడలో రోడ్డు దాటుతుండగా లారీ ఢీ.. ఒకరు మృతి




**కాచిగూడ, జూన్ 17:** ఓ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. రోడ్డు దాటుతున్న వ్యక్తిని గమనించని డ్రైవర్ అతివేగంగా నడపడంతో లారీ ఢీకొని అక్కడికక్కడే మరణించాడు. హైదరాబాద్ కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ వ్యక్తి (50) సోమవారం అర్ధరాత్రి కాచిగూడలోని కుమార్ థియేటర్ నుంచి డీమార్ట్ వైపు వెళ్లడానికి రోడ్డు దాటుతున్నాడు. అదేసమయంలో చాదర్‌ఘాట్ నుంచి కాచిగూడ వైపుగా వస్తున్న లారీ వేగంగా అతన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో రోడ్డు దాటుతున్న వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ యాక్సిడెంట్ జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని లారీ డ్రైవర్ సునీల్ కుష్వాను అరెస్టు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కాగా మృతుని వివరాలు ఇంకా తెలియలేదని.. ఎవరైనా కనిపించకుండాపోతే 8712660543 లో సంప్రదించాలని ఎస్సై రవికుమార్ కోరారు.

## విద్యార్థులకు ఉచితంగా నోట్ బక్స్ పంపిణీ




**మడికొండ :** గ్రేటర్ 46వ డివిజన్ రాంపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రిటైర్డ్ డీఎస్పీ కొత్త వీరారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమార్తెలు డాక్టర్ నిలోహిత, చైతన్యలు విద్యార్థులకు నోట్ బుక్స్, న్యూ సైన్స్ కాలేజ్లో లెక్చరర్‌గా పని చేస్తున్న భాగ్యలక్ష్మి స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేశారు. ఈ కార్యక్రమానికి కాజీపేట ఎంఈఓ మనోజ్ కుమార్ హాజరై మాట్లాడారు. పేద విద్యార్థులకు సహకారం అందించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తక్కళ్లపల్లి రాంగోపాల్ రావు, మనుపాటి సమ్మయ్య, 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన, మడికొండ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సంధ్యారాణి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ స్రవంతి, ప్రధానోపాధ్యాయులు రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు లీలరాణి, శంశుద్దీన్, లక్ష్మి, బ్రహ్మచారి, అరుణ, స్వర్ణలత, సీఆర్పీ రేణుక పాల్గొన్నారు

## జిల్లా న్యాయమూర్తి ని కలిసిన కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రతినిధులు



**కోరుట్ల, జూన్ 17:** జగిత్యాల జిల్లా న్యాయమూర్తి రత్న ప్రభావతిని కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేసి జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ శివారు లోని పెద్ద గుండు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న కోరుట్ల కోర్టు శాశ్వత భవన నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో పనులను పరిశీలించేందుకు రావాలని న్యాయమూర్తిని ఆహ్వానించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరి విజయ్ కుమార్ తెలిపారు. కోరుట్ల కోర్టులో స్టాఫ్ కొరత ఉందని, కోర్ హాల్లో న్యాయవాదులకు కావలసిన సౌకర్యాలు ఇతర సమస్యల గురించి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన న్యాయమూర్తి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి సుతారి నవీన్, సీనియర్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ కడకుంట్ల సదాశివరాజు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి.. డీఆర్‌డీవో కాళిందిని




**పెద్దపల్లి, జూన్ 17**

:మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని డీఆర్‌డీవో కాళిందిని అన్నారు. పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు ర్యాంప్ ప్రాజెక్టుపై మంగళవారం నిర్వహించిన ఒక్కరోజు అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలకు అందించే ఏకరూప దుస్తులు నాణ్యతతో కుట్టేందుకు ఒక్కో మహిళా సభ్యురాలిపై రోజుకు రూ.200 ఖర్చు చేస్తూ 10 రోజులు ప్రత్యేక శిక్షణ అందించామని తెలిపారు. బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయించి మహిళలకు శాశ్వతంగా కుట్టు పని ఉండేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రభుత్వం అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు. ర్యాంప్ ప్రాజెక్టు కింద ఎంఎస్ఎంఈ రంగంలో చిన్న చిన్న వ్యాపారాల ఏర్పాటు, వాటి నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సహాయక సహకారాలు అందిస్తామని, స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక రంగంలో ఎదిగేందుకు కృషి చేస్తామన్నారు. ఈనెల 20 నుంచి రాఖీల తయారీ చేయడంపై శిక్షణ అందిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని కార్పొరేషన్‌లో కలపొద్దని లింగాపూర్ మహిళల నిరసన.. తహసీల్దార్ అడ్డగింత



**అంతర్గాం, జూన్ 16:** సింగరేణి సంస్థ ఓసీపీ కోసం తమ భూములను త్యాగం చేశామని, తమకు ఉపాధి హామి పని తప్ప ఏమీ దిక్కు లేదని, తమ ఊరును కార్పొరేషన్‌లో కలపొద్దని లింగాపూర్ గ్రామ మహిళలు డిమాండ్ చేశారు. మంగళవారం అంతర్గాం మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించేందుకు తహసీల్దార్ రవీందర్ గ్రామానికి రాగా మహిళలు అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమ గ్రామాన్ని మున్సిపాలిటీ కలపొద్దని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లింగాపూర్ మాజీ సర్పంచ్ ఆర్శనపల్లి మల్లేశ్వరి మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన భూములను ఓసిపిలో కోల్పోయామని, ఈ గ్రామంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఏమీ లేవని వాపోయారు. తమ గ్రామాన్ని కార్పొరేషన్‌లో కలపడం అన్యాయమని, తమకు ఎలాంటి ఉపాధి లేకుండా చేయడం దారుణమన్నారు. తిరిగి తమ లింగాపూర్ గ్రామాన్ని గ్రామ పంచాయతీగా కొనసాగించాలని తహసీల్దార్ రవీందర్ కు వినతిపత్రం అందజేశారు.

## బీసీ రిజర్వేషన్లకై.. జులై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్‌రోకో : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్ :** బీసీ రిజర్వేషన్లకై జులై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్‌రోకో కార్యక్రమానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. అన్ని బీసీ సంఘాల నాయకులను కలుపుకొని రైల్‌రోకోలో పాల్గొంటామని ఆమె పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లు ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి చేస్తామన్నారు. ఢిల్లీ పాలకులకు తెలంగాణ బీసీల పౌరుషం ఏంటో చూపిస్తాం. ఢిల్లీ పాలనకు సెగ తాకేలా రైల్ రోకో ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు నిర్వహించనివ్వబోవం. 42 రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ కుట్ర చేస్తుంది. బీసీ విద్యార్థులు, మహిళలు ఈ ఉద్యమంలో పెద్ద ఎత్తున కలిసిరావాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తోంది అని కవిత ప్రకటించారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఒత్తిడితోనూ అసెంబ్లీలో ప్రభుత్వం మూడు బీసీ బిల్లులు పెట్టింది. వార్డు మెంబర్, సర్పంచ్‌లు కాని అనేక కులాలు బీసీల్లో ఉన్నాయి. అసెంబ్లీ గడప తొక్కని అనేక కులాలు ఉన్నాయి. రాజకీయ అవకాశాల్లో బీసీ మహిళల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. మహిళా రిజర్వేషన్లలో బీసీలకు ఉప కోటా ఉండాలి. ఇది రాజకీయ వేదిక కాదు ఇది మానవ హక్కులు, సామాజిక హక్కుల వేదిక. సమాజంలో 56 శాతం జనాభాకు సంబంధించి హక్కులు కోరుతుంటే అవి మానవ హక్కులు కావా..? ఇప్పుడు మాట్లాడాల్సిన సందర్భం వచ్చింది.. కాబట్టి అందరూ కలిసికట్టుగా హక్కుల కోసం పోరాటం చేయాలి. సరైన సమయంలో జాగృతి మాట్లాడింది కాబట్టి అసెంబ్లీలో మూడు బిల్లులు వచ్చాయి. అదే స్ఫూర్తితో బీసీ బిల్లులను కేంద్రం ఆమోదించేలా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని కవిత పేర్కొన్నారు. ఢిల్లీకి బిల్లు పంపించి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు బీసీ బిల్లు గురించి ఒక్క రోజు కూడా మాట్లాడలేదు. రఘునందన్ రావు బీసీల కోసం ఎందుకు మాట్లాడడం లేదు..? కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లును ఎందుకు ఆమోదించడం లేదని ప్రతీ ఒక్కరు రఘునందన్ రావును ప్రశ్నించాలి. కులగణన వివరాలను కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల వారీగా ప్రకటించాలి. రౌండ్ టేబుల్ సమావేశానికి రానివ్వకుండా బీసీ నాయకులను మెదక్‌లో కొంత మంది బెదిరించే ప్రయత్నం చేశారు. దీన్ని బట్టే వాళ్లు భయపడుతున్నారని అర్థమవుతోంది అని ఎమ్మెల్సీ కవిత అన్నారు

## దళితుడిపై దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయాలి : డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ డిమాండ్



**నిజాంపేట, జూన్ 17 :** బచ్చురాజ్‌పల్లికి చెందిన గాజులపల్లి స్వామిని తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్‌తో దున్నతుండగా దాడి చేసిన తిప్పలగుల్లకు చెందిన నిందితుడు సహదేవ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శంకర్ మంగళవారం బచ్చురాజ్‌పల్లికి వెళ్లి బాధితుడు స్వామిని పరామర్శించి విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో సర్వే నంబర్ 163,164లలో 3.30 ఎకరాల భూమిని 40 ఏండ్ల కింద గౌరి బుచ్చమ్మ, గౌరి రాజయ్య నుంచి దళితులు కొనుగోలు చేయగా ప్రభుత్వం వారి పేరిట భూపట్టా పాస్ బుక్‌లను ఇచ్చిందన్నారు. ఇదిలా ఉండగా గత ఏడాది నుంచి భూ విషయంలో సహదేవ్ దళితులను బెదిరింపులకు గురి చేస్తూ.. దాడి చేయగా బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. తూప్రాన్ డీఎస్పీ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుపై సోమవారం విచారణ చేశారన్నారు. దాడికి పాల్పడ్డ నిందితుడు సహదేవ్‌ను ఇంకా అరెస్ట్ చేయలేదని.. అతన్ని వెంటనే అరెస్ట్ చేస్తూ దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, గ్రామస్తులు వినోద్‌నాయక్, బాబు, శ్రీను తదితరులు ఉన్నారు.

## ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన విశారదన్ మహారాజ్



**ఇంద్రవెల్లి** బీసి ఎస్సీ ఎస్టీల రాజ్యాధికారం దిశగా రాష్ట్ర వ్యాప్తంగా లక్ష కిలోమీటర్ల రథయాత్ర చేపట్టి అట్టడుగు వర్గాల ప్రజలకు వారి సమస్యలను తెలుసుకుంటూ సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ రథయాత్రను చేపట్టడం జరిగిందన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు 2000 సంవత్సరాల నుండి అణచివేయబడుతున్నారని, రాజ్యాధికారం దిశగానే అడుగులు వేసేందుకు ధర్మ సమాజ్ పార్టీ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో చైతన్యం తేవడం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఇంద్రవెల్లి అమరవీరుల సాక్షిగా మృతుల కుటుంబాలకు న్యాయం జరగాలని, ఆనాడు ఇంద్రవెల్లి ఘటన జరగడానికి కారనమైనవారే నేడు పాలకులయ్యారని, అందుకే బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరూ తమ స్వరాజ్యం సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు అన్నేల లక్ష్మణ్, డి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు అగ్గిమల్ల గణేష్ మహారాజ్, బిఎస్పీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి పెందుర్ అంకుశ్, సీనియర్ నాయకులు ఉత్తం కాంబ్లే, తుడుం దెబ్బ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కనక గణేష్, ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా కన్వీనర్ సాన్ కాంబ్లే బాబాసాహెబ్, భీమ్ ఆర్మీ నాయకులు పరత్వాగ్ అధ్యకులు అరవింద్, కన్వీనర్ హరిప్రసాద్, ఇంద్రవెల్లి యూత్ ప్రెసిడెంట్ సుమిత్ తిట్టే, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఆరెల్లి విక్రమ్, వాగ్మారే మేఘా యూత్ సభ్యులు తుంగ పిండి నితేశ్, ఉప్పరి పవన్ కుమార్, ఎల్లూరి చంద్రకాంత్, కత్తి నయన్ పాల్గొన్నారు.

## ఇది హేయమైన చర్య.. కేటీఆర్ సిగ్గుతో తలదించుకో: మహేష్ కుమార్



**హైదరాబాద్, జూన్ 17:** ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా ఉండలనే చెడు ఆలోచనతో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టుబట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు. తమ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## ఈడీ విచారణకు మరోసారి డుమ్మా కొట్టిన రాబర్ట్ వాద్రా



**న్యూఢిల్లీ, జూన్ 17:** ఈడీ విచారణకు మరోసారి డుమ్మా కొట్టిన రాబర్ట్ వాద్రా ఎ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా మరోసారి ఈడీ విచారణకు డుమ్మా కొట్టారు. తన కుమార్తె స్నాతకోత్సవానికి హాజరు కావడానికి విదేశాలకు వెళ్తున్నానని, తిరిగి వచ్చాక విచారణకు హాజరవుతానని ఈడీ అధికారులకు రాబర్ట్ వాద్రా సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. కాగా, యూకేకు చెందిన ఆయుధాల కన్సల్టెంట్ సంజయ్ భండారీ కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రా వాంగ్మూలాన్ని రికార్డ్ చేయడానికే ఈడీ సమన్లు జారీ చేసింది. వాస్తవానికి జూన్? 10నే రాబర్ట్ వాద్రా ఈడీ విచారణకు హాజరు కావాల్సి ఉంది. కానీ 56 ఏళ్ల వాద్రా తనకు జూన్? 9న ఫ్లూ లాంటి లక్షణాలు ఉన్నాయని, చేయించుకున్నానని చెప్పి గైర్హాజరు అయ్యారు. దీంతో ఆయనకు ఈడీ మరోసారి సమన్లు పంపింది. జూన్? 17న తమ ముందు హాజరు కావాలని రాబర్ట్ వాద్రాను ఈడీ కోరింది. అయితే, ఈసారి కూడా ఈడీ సమన్లను రాబర్ట్ వాద్రా దాటవేశారు.

## ఇంకా కేరళలోనే -35 ఫైటర్ జెట్.. ఎందుకంటే



**కేరళ** ప్రపంచంలోని అత్యంత శక్తిమంతమైన యుద్ధ విమానాల లో ఒకటైన ఎఫ్-35 బీ ఇంకా కేరళ లోని తిరువనంతపురం ఎయిర్‌పోర లోనే ఉంది. ఈ యుద్ధ విమానం బ్రిటన్ దేశానికి చెందిన హెచ్ఎంఎస్ ప్రిన్స్ ఆఫ్ వేల్స్ క్యారియర్ స్ట్రయిక్ గ్రూప్‌లో భాగంగా ఉంది. ఆ హెచ్ఎంఎస్ ప్రిన్స్ ఆఫ్ వేల్స్ క్యారియర్ ఇటీవల ఇండో-పసిఫిక్ రీజియన్‌లో భారత నేవీతో కలిసి సంయుక్తంగా యుద్ధ విన్యాసాలు చేసింది. బ్రిటన్ రాయల్ నేవీకి చెందిన ఆ నౌకలోని యుద్ధ విమానం ఎఫ్-35 ఇంధనం తగ్గడంతో ఆదివారం తిరువనంతపురంలో అత్యవసరంగా ల్యాండ్ అయిందని భావించారు. కానీ 48 గంటలు గడిచినా అదే ఎయిర్‌పోర్టులో ఉండటంతో ఈ ఫైటర్‌జెట్‌కు ఏదో మెకానికల్ ప్రాబ్లం వచ్చి ఉంటుందని భావిస్తున్నారు. దీనికి సర్వీసు చేయించి తిరిగి హెచ్ఎంఎస్ ప్రిన్స్ ఆఫ్ వేల్స్ పైకి చేర్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫైటర్‌జెట్‌కు సీఐఎస్ఎఫ్ భద్రత కల్పిస్తున్నది. మన దేశంలో ఓ విదేశీ యుద్ధ విమానం రెండ్రోజులపాటు నిలిచిపోవడం, అందులోనూ ఎఫ్-35 లాంటి 5వ తరం స్టెల్త్‌జెట్ మొరాయించడం సాధారణ విషయం కాదు. ఈ విమానం షార్ట్ టేకాఫ్‌తోపాటు వర్టికల్ ల్యాండింగ్ అవుతుంది. అమెరికా సహా అతికొద్ది దేశాల ఎయిర్‌ఫోర్సుల వద్దే ఈ ఫైటర్ జెట్ ఉంది. ప్రస్తుతం ఇజ్రాయెల్ కూడా దీనిలోనే మరో వేరియంట్ విమానాన్ని ఇరాన్‌పై దాడులకు వాడుతున్నది.




## ఇంగ్లండ్‌తో పోరుకు సిద్ధమైన యువ ఆటగాళ్ళు

భారత క్రికెట్ జట్టు దాదాపు ప్రతి ఫార్మాట్ ఈ నెల నుండి ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఇందులో ఇండియా సీనియర్, ఇండియా అండర్-19, ఇండియా-A, మహిళల జట్టు, ఇండియా దివ్యాంగ్ జట్టు ఉన్నాయి. అయితే ఇండియా-A ప్రయాణం ఇప్పుడు ముగిసింది. జూన్ 20 నుండి ఇండియా సీనియర్ జట్టు మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత జూన్ 24 నుండి జూలై 23 వరకు జరిగే అండర్-19 జట్టు మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఈ పర్యటనకు స్పెషల్ అట్రాక్షన్ గా వైభవ్ సూర్యవంశీ, కెప్టెన్ ఆయుష్ మాత్రే. కాగా ఈ పర్యటన కోసం జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సోమవారం గాయపడిన ఇద్దరు ఆటగాళ్ల స్థానంలో కొత్త ఆటగాళ్లను జట్టులో చేర్చారు. ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున అద్భుతంగా రాణించిన ఆయుష్ మాత్రే భారత జట్టుకు నాయకత్వం వహిస్తాడు. గత ఐపీఎల్లో రాజస్థాన్ రాయల్స్ తరపున 35 బంతుల్లో సెంచరీతో సహా 252 పరుగులు చేసిన 14 ఏళ్ల పేలుడు బ్యాట్స్‌మన్ వైభవ్ సూర్యవంశీ కూడా ఈ జట్టులో ఉన్నాడు. గత సంవత్సరంలో జరిగిన అండర్-19 ఆసియా కప్‌లో సూర్యవంశీ, మాత్రే భారత రన్నరప్ జట్టులో కూడా ఉన్నారు. అదే సమయంలో, వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ అభిజ్ఞాన్ కుండును జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించారు. ఈ ఇండియా-ఇంగ్లాండ్ అండర్-19 మ్యాచ్ లాఫ్‌బరో విశ్వవిద్యాలయంలో 50 ఓవర్ల ప్రాక్టీస్ మ్యాచ్ అవుతుంది. ఆ తర్వాత హెూవ్, నార్తాంప్టన్ , వోర్సెస్టర్‌లలో ఐదు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్ ఉంటుంది. దీని తర్వాత, ఇంగ్లాండ్ అండర్-19తో రెండు మల్టీ-డే మ్యాచ్‌లు వరుసగా బెకెన్‌హామ్, చెల్మ్స్‌ఫోర్డ్‌లో జరుగుతాయి. భారత అండర్-19 జట్టు: ఆయుష్ మ్హాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్ సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు, హర్వాన్ష్ సింగ్, ఆర్ఎస్ అంబ్రిస్, కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్, యుధాజిత్ గుహ, ప్రణవ్ రాఘవేంద్ర, మహ్మద్ ఇనాన్, అన్మోల్జిత్, డిపెప్ప, డిపెప్ప, డిపెప్ప, డిపెప్ప, డి.వన్డే సిరీస్ కోసం ఇంగ్లాండ్ అండర్-19 జట్టు థామస్ రీవ్ (కెప్టెన్), రాల్ఫీ ఆల్బర్ట్, బెన్ డాకిన్స్, జాడెన్ డెన్లీ, రాకీ ఫ్లింటాఫ్, అలెక్స్ ఫ్రెంచ్, అలెక్స్ గ్రీన్, జాక్ హెూమ్, జేమ్స్ ఇస్బెల్, బెన్ మేయెస్, జేమ్స్ మింటో, ఐజాక్ మొహమ్మద్, జోసెఫ్ మూర్స్, సెబ్ మోర్గాన్, అలెక్స్ వేడ్.

## గంభీర్ ఆటగాళ్లను మేనేజ్ చేయలేకపోతున్నాడు

- వ్యూహాలు రచించడంలో కోచ్‌గా గంభీర్‌కు తిరుగులేదు
- మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్దమైంది. శుక్రవారం నుంచి లీడ్స్ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌తోనే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027 ప్రారంభం కానుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు కోచ్‌గా గంభీర్‌కు ఈ సిరీస్ పరీక్షగా నిలవనుంది. గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినా.. టెస్ట్ క్రికెట్‌లో ఘోర పరాజయాలను చవిచూసింది.గంభీర్ పర్యవేక్షణలో బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ గెలిచిన టీమిండియా.. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్‌స్వీప్ అయ్యింది. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 1-3తో కోల్పోయింది. ఈ వరుస పరాజయాలతో డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను చేజార్చుకుంది. ఈ క్రమంలోనే గంభీర్ కోచింగ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి.తాజాగా గంభీర్ కోచింగ్ గురించి మాట్లాడిన టీమిండియా మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వ్యూహాలు రచించడంలో కోచ్‌గా గంభీర్‌కు తిరుగులేదని, కానీ ఆటగాళ్లను సరిగ్గా మేనేజ్‌చేయలేకపోతున్నాడని, ఇదే అతని కోచింగ్‌లో లోపంగా మారిందన్నాడు. ఈ ఒక్క విషయాన్ని గంభీర్ సరిచేసుకోవాల్సిందన్నాడు.'వ్యూహాత్మకంగా గౌతమ్ గంభీర్ చాలా మంచి కోచ్. ఆటగాళ్లను మేనేజ్ చేసే విషయంపై అతను మరింత ఫోకస్ పెట్టాలి. కానీ అతని గురించి చెప్పాల్సిన విషయం ఏంటంటే.. తన ఆటగాళ్ల కోసం ఎదురు చూస్తాడు. అయితే కెప్టెన్‌గా దూకుడుగా ఉన్నట్లు కోచ్‌గా ఉంటానంటే కుదురదనేది నా వ్యక్తిగత అభిప్రాయం. కోచ్‌గా విభిన్నమైన వ్యక్తులను నడిపించాల్సి ఉంటుంది. వారు మెరుగైన ప్రదర్శన చేస్తారని నమ్మి మైదానంలోకి పంపించాల్సి ఉంటుంది. కోచ్‌గా ఇది అతిపెద్ద సవాల్'అని కార్తీక్ అభిప్రాయపడ్డాడు.ఇప్పటికే జట్టుపై పూర్తి ఆధిపత్యం చెలాయిస్తున్న గంభీర్.. సీనియర్ ఆటగాళ్లందర్నీ ఒక్కొక్కరిగా జట్టుకు దూరం చేస్తున్నాడనే విమర్శలు ఎదుర్కొంటున్నాడు.అతను విజయాలు సాధించకపోతే ఈ విమర్శలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది.



## అక్రమ బెట్టింగ్ యాప్‌లపై ఈడీ విచారణ



- యాప్ లను ప్రోత్సహించారని క్రికెటర్ల పై దర్యాప్తు



భారతీయ మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, సురేష్ రైనా కష్టాల్లో పడినట్లు కనిపిస్తున్నారు. వారి పేర్లు చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించడంలో వినిపిస్తున్నాయి. ఈ విషయంలో యువరాజ్, హర్భజన్, రైనా కాకుండా, బాలీవుడ్ నటులు సోనూ సూద్, ఊర్వశి రౌతేలా పేర్లు కూడా వచ్చాయి. ఈడీ ఈ విషయంలో అందరినీ ప్రశ్నిస్తోంది. ఈ విచారణ 1xBet వంటి నిషేధిత ప్లాట్‌ఫారమ్‌ల ప్రచారానికి సంబంధించినది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు ప్రకటనలు, తప్పుడు మార్గాల ద్వారా ప్రజలను మోసం చేస్తున్నాయని ఈడీ భావిస్తోంది. 1xBet వంటి ప్లాట్‌ఫారమ్‌లు సెలబ్రిటీలతో కలిసి పెద్ద సంఖ్యలో ప్రజలను మోసం చేస్తున్నాయని ఈడీ చెబుతోంది. నివేదికల ప్రకారం, ఈ ప్లాట్‌ఫారమ్‌లు 1xBetవంటి పేర్లను ఉపయోగించి ప్రచారం చేస్తున్నాయని ఈడీ విచారణలో తేలింది. ఇటువంటి ప్లాట్‌ఫారమ్‌లు వెబ్ లింక్‌లు, QR కోడ్‌ల ద్వారా వినియోగదారులను అసలైన చట్టవిరుద్ధమైన బెట్టింగ్ సైట్‌లకు పంపే పని చేస్తాయి. ఈడీ ప్రకారం, ఇది భారతీయ చట్టాలను నేరుగా ఉల్లంఘించడమే. ఈ ప్లాట్‌ఫారమ్‌లు తమను నైపుణ్యం ఆధారిత గేమ్‌లుగా చెప్పుకుంటాయని ఈడీ తెలిపింది. కానీ, ఇవి రిగ్డ్ అల్గారిథమ్‌ను ఉపయోగిస్తాయి. దీని కారణంగా ఇవి జూదం పరిధిలోకి వస్తాయి. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై విచారణ జరగడం ఇదే మొదటిసారి కాదు. 2023-24లో ప్రసిద్ధ మహాదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ కుంభకోణం, ఇందులో చాలా మంది రాజకీయ నాయకుల పేర్లు వచ్చాయి. మాజీ ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ పేరు కూడా ఇందులో ఉంది, ఈ కుంభకోణంలో లబ్ధి పొందారని ఆరోపించారు. బఘేల్ ఆరోపణలను రాజకీయ ప్రేరేపితంగా పేర్కొన్నారు. మహాదేవ్ ప్రమోటర్లు. ప్రస్తుతం దుబాయ్ నుంచి బహిష్కరణను ఎదుర్కొంటున్నారు, వారు ఆపరేషన్‌ను కొనసాగించడానికి అనేక ఫెయిర్‌ప్లే యాప్‌లను తయారు చేశారు. ఈడీ ప్రకారం మహాదేవ్ కేసులో చట్టవిరుద్ధమైన లాభం 6,000 కోట్లకుపైగా ఉంటుందని అంచనా.

## బుమ్రాకు తొలి టెస్టులో విశ్రాంతినివ్వండి




- ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ బ్రాడ్ హాగ్

ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న భారత జట్టు.. ఆ టీమ్ తో తొలి టెస్టు ఆడేందుకు ఇంకా నాలుగు రోజుల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికీ కూడా ప్లేయింగ్ లెవన్ పై ఎలాంటి అప్డేట్ లేదు. సాధారణంగా టాస్ వేసిన తర్వాత మాత్రమే ప్లేయింగ్ లెవన్ పై స్పష్టత వస్తుంది. ఈసారి కూడా అదే తరహాను టీమిండియా ఫాలో కావచ్చు. అయితే పర్యటన ప్రారంభానికి ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో చెప్పినట్లుగా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఈ సిరీస్ లో కేవలం 3 మ్యాచ్ లు మాత్రమే ఆడే అవకాశముంది. అయితే తన ఏయే టెస్టుల్లో బరిలోకి దిగాలనే దానిపై టీమ్ మేనేజ్మెంట్ మల్లగుల్లాలు పడుతోంది. తాజాగా దినిపై ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ బ్రాడ్ హాగ్ వ్యాఖ్యానించాడు. ఫలానా టెస్టుల్లో ఆడించాలని టీమిండియాకు సూచించాడు.. బుమ్రాకు తొలి టెస్టులో విశ్రాంతినిచ్చి, తర్వాత జరిగే రెండు టెస్టుల్లో ఆడిస్తే బాగుంటుందని హాగ్ తెలిపాడు. ఇందుకు సంబంధించిన వ్యూహాన్ని కూడా వివరించాడు. తొలి టెస్టులో బుమ్రా లేకపోవడం వల్ల అతనికి తగినంత విశ్రాంతి లభిస్తుందని, తొలి టెస్టు ఫలితంతో రెండో టెస్టులో బరిలోకి ఎలా ఆడాలనేదనిపై ఒక స్పష్టత వస్తుందని పేర్కొన్నాడు. ఇక బుమ్రా వరుసగా రెండు టెస్టుల్లో బరిలోకి దిగితే ఇంగ్లాండ్ జట్టు ఒత్తిడిలో పడిపోతుందని, దాంతో టీమిండిమా పని కాస్త సులభం అవుతుందని వ్యాఖ్యానించాడు. ఆ తర్వాత మిగిలిన రెండు టెస్టుల్లో ఏ టెస్టుల్లో ఆడించాలనేది టీమిండియా మేనేజ్మెంట్ నిర్ణయం అప్పటి పరిస్థితులను బట్టి తీసుకోవాలని సూచించాడు. వెన్ను నొప్పి కారణంగా బుమ్రా కెరీర్ కు బ్రేక్ పడింది. చాలా కాలం పునరావసం తర్వాత తను అంతర్జాతీయ క్రికెట్లోకి బరిలోకి దిగాడు. గతేడాది ప్రారంభమైన బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో ఆడి సత్తా చాటాడు. 32 వికెట్లతో ఆసీస్ ను వణికించాడు. అయితే ఐదో టెస్టులో గాయపడి దాదాపు నాలుగు నెలలపాటు క్రికెట్ కు దూరమయ్యాడు. అందుచేత అతనిపై వర్క్ లోడ్ పడకుండా, తెలివిగా కొన్ని మ్యాచ్ లలో ఆడించాలని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది. అన్ని అనుకున్నట్లు జరిగితే ఈ టూర్ లో మూడు మ్యాచ్ ల్లో మాత్రమే బుమ్రా ఆడనున్నాడు. ఇక ఈ టూర్ ద్వారా భారత 37వ టెస్టు కెప్టెన్ గా శుభమాన్ గిల్ నిలవనున్నాడు. రోహిత్ శర్మ నుంచి తను వారసత్వాన్ని స్వీకరించనున్నాడు. రోహిత్ తో పాటు విరాట్ కోహ్లీ కూడా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే.

## అశ్విన్‌పై బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు

రవిచంద్రన్ అశ్విన్ బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు ఎదుర్కొన్నాడు. తమిళనాడు ప్రీమియర్ లీగ్ 2025లో మధురై పాంథర్స్ జట్టు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిందని ఆరోపించింది. జూన్ 14న జరిగిన మ్యాచ్‌లో అశ్విన్ జట్టు దిండిగల్ డ్రాగన్స్ ఇలా చేశారని ఆరోపించింది. ఈ విషయంలో అధికారిక ఫిర్యాదు అందింది. ఆ తర్వాత, లీగ్ నిర్వాహకులు మధురై నుంచి ఆధారాలు కోరింది. జూన్ 14న జరిగిన మ్యాచ్‌లో దిండిగల్ తొమ్మిది వికెట్ల తేడాతో మధురైని ఓడించింది. ఈ మ్యాచ్‌కు ముందు వర్షం పడింది. ముందుగా ఆడుతున్నప్పుడు మధురై ఎనిమిది వికెట్లకు 150 పరుగులు చేసింది. దిండిగల్ కేవలం 12.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. అశ్విన్ ఓపెనర్‌గా 49 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. దిండిగల్ ఆటగాళ్లు రసాయనాలతో తువ్వాలు ఉపయోగించి బంతిని దెబ్బతీశారని మధురై దాఖలు చేసిన ఫిర్యాదులో పేర్కొంది. దీనివల్ల బంతి బరువుగా మారింది. అది బ్యాట్‌ను తాకినప్పుడు లోహాన్ని తాకినట్లుగా శబ్దం వచ్చింది. దీని గురించి ప్రసన్న కన్నన్ ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో మాట్లాడుతూ, ప్రత్యర్థి ఆటగాళ్లు ఫిర్యాదు దాఖలు చేశారు. దానిని మేం అంగీకరించాం. మ్యాచ్ జరిగిన 24 గంటల్లోపు వారు ఫిర్యాదు చేశారు. మేం దానిని అంగీకరించాం. ఆరోపణలకు సంబంధించి ఆధారాలు అందించమని వారిని కోరాం. ఈ ఆరోపణలలో నిజం ఉంటే, మేం స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేస్తాం. తగినంత ఆధారాలు లేకుండా ఒక ఆటగాడు, ఫ్రాంచైజీపై ఆరోపణలు చేయడం తప్పు. వారు ఎటువంటి ఆధారాలు అందించకపోతే, మధురై శిక్షను ఎదుర్కోవలసి ఉంటుందని తెలిపారు. మ్యాచ్‌ల సమయంలో రాత్రి పూట మంచు సమస్యను అధిగమించడానికి, తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ అందించిన తువ్వాలను ఉపయోగించి బంతిని ఆరబెట్టాలి. ఇది అంపైర్ ముందు చేయాలి. తువ్వాలతో మాత్రమే వారు బంతిని తుడవాలని కన్నన్ అన్నారు. సిక్స్ కొట్టినప్పుడల్లా లేదా వికెట్ పడినప్పుడు లేదా ఓవర్ల మధ్య విరామం ఉన్నప్పుడు, అంపైర్లు నిరంతరం బంతిని తనిఖీ చేస్తుంటారు. మ్యాచ్ సమయంలో బంతితో వారికి ఎటువంటి సమస్య కనిపించలేదు. మధురై ఫ్రాంచైజీ తరపున, మహేష్ ఫిర్యాదు పంపారు. దిండిగల్ డ్రాగన్స్‌తో జరిగిన మా ఇటీవలి మ్యాచ్‌లో బాల్ ట్యాంపరింగ్ జరిగినట్లు తీవ్రమైన సంఘటన జరిగిందని అందులో ఉంది. పదే పదే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, దిండిగల్ జట్టు రసాయనాలతో పూసిన తువ్వాలతో బంతిని బహిరంగంగా పాడుచేసిందంటూ ఆరోపణలు గుప్పించింది.



# నన్ను ద్వేషించే వారికి కూడా కృతజ్ఞతలు : అనుపమ



ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న విమర్శలు, ట్రోల్స్ గురించి తాజాగా మనసు విప్పారు. తనను ద్వేషించిన వారికి సైతం కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. మలయాళంలో తాను నటిస్తున్న 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' (జేవీఎస్‌కే) చిత్ర ప్రచారంలో భాగంగా ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ థ్రిల్లర్ చిత్రంలో సురేశ్ గోపి కీలకపాత్ర పోషిస్తున్నారు. జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంతో మలయాళ ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటానని అనుపమ ధీమా వ్యక్తం చేశారు.తెలుగులో 'ప్రేమమ్', 'అ ఆ', 'శతమానం భవతి' వంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైనప్పటికీ, కెరీర్ తొలినాళ్లలో తనకు నటన రాదంటూ పలువురు తీవ్రంగా ట్రోల్ చేశారని అనుపమ గుర్తుచేసుకున్నారు. ఆ మాటలు మొదట్లో బాధపెట్టినా, అవే తనలో పట్టుదల పెంచాయని, నటిగా తనను తాను నిరూపించుకోవాలనే కసిని రగిలించాయని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా కొవిడ్ సమయంలో కెరీర్‌పరంగా, వ్యక్తిగతంగా అనేక సవాళ్లను ఎదుర్కొన్నట్లు తెలిపారు.అయితే, ఈ విమర్శలే తనను తాను మెరుగుపరుచుకోవడానికి, మంచి కథలను ఎంచుకోవడంలో మరింత జాగ్రత్త వహించడానికి దోహదపడ్డాయని అనుపమ వివరించారు. విమర్శల ఫలితంగా తన ఆలోచనా దృక్పథంలో మార్పు వచ్చిందని, ప్రేక్షకులను మెప్పించే బలమైన కథలను మాత్రమే ఎంచుకోవాలని నిశ్చయించుకున్నానని చెప్పారు. ఈ క్రమంలోనే దర్శకుడు ప్రవీణ్ నారాయణన్ తనపై నమ్మకముంచి 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' (జేవీఎస్‌కే) వంటి అద్భుతమైన చిత్రంలో అవకాశం కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా, తనకు మద్దతుగా నిలిచినవారితో పాటు, తనను ద్వేషించిన వారికి కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, వారి విమర్శలే తనను మరింత దృఢంగా తీర్చిదిద్దాయని అనుపమ వ్యాఖ్యానించారు.



# కర్ణాటకలో థగ్ లైఫ్ విడుదల చేయాల్సిందే..: సుప్రీంకోర్టు


కమల్ హాసన్ నటించిన 'థగ్ లైఫ్' సినిమా కర్ణాటకలో విడుదలకు లైన్ క్లియర్ అయింది. సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఉన్నందున, వివాదాలతో సంబంధం లేకుండా కర్ణాటకలో విడుదల చేయాల్సిందేనని సుప్రీంకోర్టు ఈ రోజు స్పష్టం చేసింది. ఈ విషయంలో కర్ణాటక ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన అత్యున్నత న్యాయస్థానం, 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.కమల్ హాసన్ గతంలో కన్నడ భాషపై చేసిన కొన్ని వ్యాఖ్యలు ("కన్నడ తమిళం నుండే పుట్టింది") వివాదాస్పదం కావడంతో, 'థగ్ లైఫ్' సినిమాను కర్ణాటకలో విడుదల చేయనీయకుండా కన్నడ సంఘాలు అడ్డుకున్నాయి. కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా సినిమాను నిషేధించాలని హెచ్చరించింది. జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా ఇప్పటివరకు కర్ణాటకలో ప్రదర్శనకు నోచుకోలేదు.ఈ నేపథ్యంలో, సినిమా విడుదలకు భద్రత కల్పించడంలో విఫలమైనందుకు కర్ణాటక ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. "సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అనుమతి పొందిన సినిమాను విడుదల చేయాల్సిందే. చట్టబద్ధమైన పాలన ఇదే చెబుతోంది," అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. కమల్ హాసన్ క్షమాపణ చెప్పాలని కర్ణాటక హైకోర్టు సూచించడాన్ని కూడా సుప్రీంకోర్టు తప్పుపట్టింది. "జూన్ 3న హైకోర్టు కమల్ హాసన్‌ను క్షమాపణ చెప్పమని కోరడం సరికాదు," అని పేర్కొంది.తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని, కన్నడ భాష పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని కమల్ హాసన్ చెబుతున్నప్పటికీ, క్షమాపణ చెప్పేందుకు నిరాకరించారు. ఈ కేసును కర్ణాటక హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు తనకు బదిలీ చేసుకుంది. "రాష్ట్రాన్ని అల్లరి మూకలు, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారి నియంత్రణలోకి వెళ్లనివ్వలేం" అని జస్టిస్ ఉజ్జల్ భూయాన్ గత విచారణలో వ్యాఖ్యానించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

# పూరి - విజయ్ సేతుపతి -సంయుక్త



యంగ్ హీరోయిన్ సంయుక్త మీనన్ వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. 'పాప్‌కార్న్' సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ కేరళ కుట్టి, తెలుగులో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'భీమ్లా నాయక్' చిత్రంతో అడుగుపెట్టింది. ఆ తర్వాత 'బింబిసార', 'సార్', 'విరూపాక్ష' వంటి విజయవంతమైన చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న సంయుక్త, ప్రస్తుతం తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో బిజీగా ఉంది. ఇప్పటికే తెలుగులో 'అఖండ-2', 'స్వయంభు' వంటి ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తున్న ఈ భామ, తాజాగా మరో క్రేజీ ఆఫర్‌ను అందుకుంది.ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కలయికలో రాబోతున్న ఓ భారీ చిత్రంలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా ఎంపికైంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ బృందం అధికారికంగా వెల్లడించింది. దర్శకుడు పూరీ జగన్నాథ్ స్వయంగా సంయుక్తకు స్వాగతం పలుకుతూ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ ఫొటోను పంచుకున్నారు. "ఆమె అడుగులో దయ, కళ్ళలో ఫైర్ ఉంది" అనే ఆసక్తికరమైన వ్యాఖ్యను ఆ పోస్ట్‌కు జోడించి, సినిమాపై అంచనాలను మరింత పెంచారు.పూరీ జగన్నాథ్, విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తున్న మొదటి సినిమా కావడంతో ప్రేక్షకులు, సినీ వర్గాల్లో దీనిపై భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని పూరీ కనెక్ట్స్ పతాకంపై పూరీ జగన్నాథ్, ఒకప్పటి హీరోయిన్ చార్మీ కౌర్ కలిసి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో సీనియర్ నటి టబు, విలక్షణ నటి రాధికా ఆప్టే కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం. కాగా, ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ, దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# మళ్లీ వస్తున్న 'హనుమాన్ జంక్షన్'



2001లో విడుదలైన హనుమాన్ జంక్షన్ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించింది. యాక్షన్, అద్భుతమైన హాస్యం మేళవించిన ఈ సినిమాలో అర్జున్, జగపతి బాబు, వేణు ప్రధాన పాత్రల్లో నటించారు. ప్రముఖ దర్శకుడు మోహన్ రాజా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. ఆయన తరువాత తమిళ జయం, తనీ ఒరువన్, గాడ్‌ఫాదర్ వంటి సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించారు. లయ, స్నేహ, విజయలక్ష్మి కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో బ్రహ్మానందం, కోవై సరళ, అలీ, ఎల్.బి. శ్రీరామ్, ఎం.ఎస్. నారాయణ,వేణు మాధవ్ వంటి ప్రముఖులు హాస్య పాత్రలతో ప్రేక్షకులను అలరించారు. ఎడిటర్ మోహన్ స్థాపించిన ఎం.ఎల్. మూవీ ఆర్ట్ బ్యానర్‌పై ఎం.వి. లక్ష్మి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఎంగేజింగ్ స్క్రీన్‌ప్లే, ఆకట్టుకునే సంభాషణలు, కామెడీ, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు కల్ట్ స్టేటస్‌ను తీసుకువచ్చాయి. ఇప్పుడు ఈ ఎవర్ గ్రీన్ ఎంటర్‌టైనర్ మళ్లీ ప్రేక్షకులను థియేటర్లో అలరించబోతోంది. హనుమాన్ జంక్షన్ ను జూన్ 28న మళ్లీ థియేటర్లలో విడుదల చేయనున్నట్టు చిత్రబృందం ప్రకటించింది.

# పాత పరిచయాలతో మళ్లీ ప్రయత్నాలా?



పూజాహెగ్డే కోలీవుడ్ లో కంబ్యాక్ అయిన సంగతి తెలిసిందే. 'రెట్రో' సినిమాతో అమ్మడు మళ్లీ రీలాంచ్ అయింది. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్నివ్వలేదు. సక్సెస్ తో కంబ్యాక్ అవ్వాలనుకున్న పూజకు అలా షాక్ తగిలింది. ప్రస్తుతం అక్కడే విజయ్ హీరోగా నటిస్తన్న %-%జననాయగన్%-% లో నటిస్తోంది.తాజాగా ఈ సినిమాలో అమ్మడి పోర్షన్ పూర్తయింది. ప్రస్తుతం కాంచన 4 లో నటిస్తుంది. ఇది కూడా పూర్తయితే పూజా అక్కడ ఖాళీ అయిటన్లే. కొత్త సినిమాలేవి చేతిలో లేవు. సూపర్ స్టార్ రజనీ కాంత్ నటిస్తోన్న కూలీలో స్పెషల్ అప్పిరియన్స్ మాత్రమే ఇస్తుంది. ఈ నేపథ్యంలో పూజాహెగ్డే టాలీవుడ్ అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. పాత పరిచయాల్ని మళ్లీ టచ్ లో పెడు తోందిట. పాత మేనేజనర్లకు టచ్ లోకి వెళ్లి యోగక్షేమాలు అడిగి ఇండస్ట్రీ స్థితి గతల గురించి ఆరా తీస్తుందిట. %ూశ్రీంశీ =ఝుఁ% - పుష్పరాజ్ గా మహేష్.. నెట్టింట వైరల్ అవుతున్న వీడియో అలాగే కొంత మంది దర్శక, నిర్మాతలకు కూడా టచ్ లో వెళ్లినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. మరి ఈ పాత పరిచయాలు కొత్త అవకాశాలు తెచ్చి పెడతాయా? లేదా? అన్నది చూడాలి. పూజాహెగ్డే టాలీవుడ్ ను వదిలేసి మూడేళ్ల అవుతుందిఆచార్య తర్వాత మరో తెలుగు సినిమా చేయలేదు. అప్పటికీ కొంత మంది స్టార్స్ తో అవకాశాలు వచ్చినా? వాటిని కాదని బాలీవుడ్ కి వెళ్లింది. కెరీర్ అక్కడే ప్లాన్ చేసుకుని స్థిరపడాలని

# యూనిక్ కాన్సెప్ట్‌తో సినిమా ప్రారంభం



కలర్ ఫోటో, రైటర్ పద్మభూషణ్, అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ వంటి హిట్లతో హీరో సుహాస్ తనదైన ముద్ర వేశారు. ఆయన కొత్త చిత్రానికి డెబ్యు డైరెక్టర్ గోపి అచ్చర దర్శకత్వం వహిస్తున్నారు. త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 2గా బి నరేంద్ర రెడ్డి నిర్మించనున్న ఈ చిత్రం ఒక యూనిక్ కాన్సెప్ట్‌తో కూడిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్. రైటర్

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com